నేటి దినపత్రిక సూర్య
అమరావతి
గుంటూరు, కృష్ణా
ఆదివారం 3 మార్చి 2024 పేజీలు 12



# పల్స్ పోలియో

**లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశం**

**పల్స్ పోలియో విజయవంతం చేయాలని కోరుతూ గుంటూరులో ర్యాలీ**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయములో శనివారం ఏర్పాటు చేసిన పల్స్ పోలియో ర్యాలీని డా. కె.విజయలక్ష్మి, మిగతా 2లో...

# అంగవైకల్యాన్ని అరికడదాం




**పిల్లలకు పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రులు భాధ్యత..**

**జిల్లాలో 2.48 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు..**

**వ్యాక్సినేషన్ కోసం 1,008 కేంద్రాలు ఏర్పాటు..**

**జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** కేవలం "రెండే రెండు పోలియో చుక్కలు" తో అంగవైకల్యాన్ని అరికట్టవచ్చని అప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకొని ఐదేళ్ళ వయస్సులోపు గల చిన్నారులకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాల్సిన భాధ్యత తల్లిదండ్రులపై ఉందని ఈనెల 3,4,5వ తేదీలలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో 2 లక్షల 48 వేల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. ఈనెల 3,4,5వ తేదీలలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమం సందర్భంగా ప్రజలను చైతన్యవంతులు చేసేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన పల్స్ పోలియో చుక్కలు అవగాహన ర్యాలీని మిగతా 2లో

**రాష్ట్ర పురోభివృద్ధి కోసమే**

# టీడీపీలో చేరాను



**అభివృద్ధి ప్రదాత మన చంద్రబాబు**

**టీడీపీ-జనసేన అధికారంలోకి వస్తే అన్ని సమస్యలకు పరిష్కారం**

**ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్**

**జి.కొండూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర పురోభివృద్ధి కోసమే తాను తెలుగుదేశం పార్టీలో చేరానని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి ప్రదాత అని కొనియాడారు. మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పలువురు ముఖ్యనేతలతో కలిసి మిగతా 2లో...




# నేనూ టీచర్‌నే..

**స్టెమ్ స్కూల్ సెమినార్‌లో డా. పెమ్మసాని**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** 'నేను ఒకప్పుడు టీచర్‌గానే పని చేశాను. ఇనిస్టిట్యూట్‌ల సమస్యలు, విద్యార్థుల అవసరాలు నేను కళ్లారా చూశాను.' అని టిడిపి నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ 2లో

**గుంటూరు నగరానికి**

# కొత్త రూపు

**ఇప్పటికే అద్భుతమైన అభివృద్ధి దిశగా అడుగులు : మంత్రి విడదల రజిని**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు నగరానికి కొత్త రూపు తీసుకురావడమే తమ ధ్యేయమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు నగరంలోని నల్లచెరువు వాకింగ్ ట్రాక్‌ను శనివారం ఉదయం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు స్థానికులతో కలిసి ట్రాక్‌లో నడిచారు. వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారితో మమేకమయ్యారు. వాకింగ్ ట్రాక్ మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరగా తప్పక చేయిస్తానని హామీ ఇచ్చారు. మరి కొందరు స్థానికంగా ఉన్న సమస్యలను ప్రస్తావించారు. వాటన్నింటినీ సావధానంగా విన్న మంత్రి రజిని తనతో పాటు ఉన్న మేయర్ కావటి శివనాగ మనోహర నాయుడుతో చర్చించారు. నల్ల చెరువు ప్రాంతంలో సమస్యలన్నింటిని తప్పక పరిష్కరిస్తామని మంత్రి, మేయర్ స్థానికులకు హామీ ఇచ్చారు.

వివరాలు 2లో...



(మొదటిపేజీ తరువాయి)



# పల్స్ పోలియో

జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భ ముగా మాట్లాడుతూ నేడు జరగనున్న ( ఆదివారము ) జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు,, ఉదయం 7 గం, నుండి సాయంత్రం 6 వరకు బూత్ ఆక్టివిటీ జరుగుతుందని, ఇందులో అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సం. లోపలి పిల్లలందరికి పూర్తిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు., 4, 5 తారీఖులలో గ్రామీణ ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి 3 వ తారీకున రాని పిల్లలకు పోలి యో చుక్కలు వేయడం జరుగుతుందని, కార్పొరేషన్ లో 6 వ తారీకున కూ డా ఇంటింటి కి వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని చెప్పారు, ఇందులో ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, వాలంటీర్స్ పాల్గొంటారని చెప్పారు. సంచార జాతులు, యాచకులు, గృహనిర్మాణ కార్మికులు, వివిధ కర్మాగారాలలో పనిచేసే రోజువారి కూలీల పిల్లలను తప్పక పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు.. ఈ ర్యాలీ కార్యాలయం నుండి 3 బొమ్మల సెంటర్ వరకు పోలియో నివారణ చర్యలపై స్లోగన్స్ ఇచ్చుకుంటూ కొనసాగింది. ఈ ర్యాలీలో పట్టణ ఆరోగ్య కేంద్రాలలోని ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, వెంకటేశ్వర, సిమ్స్ నర్సింగ్ స్టూడెంట్స్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం వైద్య ఆరోగ్య శాఖాధికారి ఛాంబర్లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో డా. విజయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో 0 - 5 సం. పిల్లలు 2,09,219 మంది ఉన్నారని, వలస పిల్లలు 2808 ఉన్నారని, హై రిస్క్ పాయింట్లు 784 ఉన్నాయని, బూత్ లు 950, మొబైల్ టీమ్స్ 72 ఉన్నాయని, అందరు సహకరించి 100% పిల్లలకు పోలియో చుక్కలు అందేలా సహకరించాలని కోరినారు. ఈ కార్యక్రమములలో డా. కే. వి. సుబ్బరాజు,జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి, డా. ఏ. శ్రావణ బాబు, ప్రోగ్రాం ఆఫీసర్, ఎన్. సి. డి, డా. ఈ. అన్నపూర్ణ, డిప్యూటీ డి. యమ్. హెచ్. ఓ, డా. డి. శ్రీనివాసులు, డీఎల్ఏటీఓ, డా. లక్ష్మనాయక్, ఏ. జయప్రసాద్, డెమో పాల్గొన్నారు.

## గుంటూరు నగరానికి కొత్త రూపు

**టీడీపీ హయాంలో అంతులేని నిర్లక్ష్యం : మంత్రి రజని**



అనంతరం వారితో మంత్రి రజిని మాట్లాడుతూ గుంటూరు నగర అభివృద్ధికి తాను కట్టుబడి ఉంటానని చెప్పారు. నగర సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నగరంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులు అసంపూర్తిగా చేసి నగరాన్ని అధ్వానంగా తయారు చేసి వెళ్లారని దుయ్యబట్టారు. అప్పటి నాయకులు అంతులేని నిర్లక్ష్యాన్ని ప్రదర్శించి ప్రజలకు నరకం చూపించారని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం వచ్చాక ఈ అయిదేళ్లలోఒక క్రమ పద్ధతిలో రహదారుల నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది లోపే కరోనా మహమ్మారి వెంటాడిన విషయం తెలిసిందేన్నారు. కష్టకాలంలో ప్రజలకు ఎంతో అండగా ఉంటూనే... అభివృద్ధికి కూడా కృషి చేశామని చెప్పారు.

**నలుమూలలా అభివృద్ధి**

నగరంలో రోడ్లు, డ్రయిన్ల పనులు పూర్తి చేస్తూ వెళుతున్నామని తెలిపారు. ఇన్నర్ రింగ్ రోడ్డులో శిల్పారామం ప్రారంభించామని, అందులో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. నగరం నాలుగు వైపులా అభివృద్ధిని విస్తరిస్తున్నామన్నారు. ఎన్నికల్లో ప్రజలు మరోసారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే గుంటూరు నగరాన్ని ఊహించని స్థాయిలో అభివృద్ధి చేసి తీరుతామని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి రజిని స్వయంగా స్థానికుల వద్దకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకోవడం, పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ప్రజలు ఆనందం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఓ షాపు వద్ద ఆగి మంత్రి స్థానికులతో కలిసి టీ తాగారు. మేయర్ కావటి శివనాగమనోహర్‌నాయుడు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో మంత్రి రజినికి పూర్తిస్థాయిలో అందరూ మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. మంత్రి వెంట స్థానిక కార్పొరేటర్ యోగేశ్వరరావు, ఇన్‌చార్జ్ టెంట్ హౌస్ బాబు, పల్లపు గేదెల రమేష్, రోషన్, ఖాజా, మహేష్, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

# అంగవైకల్యాన్ని అరికడదాం

(మొదటిపేజీ తరువాయి)

పాత ప్రభుత్వ ఆసుపత్రి నుండి జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు మాట్లాడుతూ పోలియో మహమ్మారిని సమూలంగా రూపు మాపేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత 20 సంవత్సరాలు తీసుకున్న చర్యలు మంచి సత్ఫలితాలను ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం పోలియో కేసులు నమోదు కానప్పటికి చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం కొనసాగించి పోలియో బారిన పడకుండా రక్షించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 3 వ తేదీ ఆదివారం జిల్లాలో ఐదు సంవత్సరాల వయస్సు లోపు గల 2 లక్షల 48 వేల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్షం గా నిర్ధారించడం జరిగిందన్నారు వీరికి 1,008 పల్స్ పోలియో కేంద్రాల ద్వారా పోలియో చుక్కలు వేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో 611 కేంద్రాలు, పట్టణ ప్రాంతాలలో 397 కేంద్రాలతో పాటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో 35 కేంద్రాలతో పాటు మరో 71 మొబైల్ వాహనాల ద్వారా చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు 4,244 మంది వ్యాక్సినేటర్స్‌ను నియమించడం జరిగిందన్నారు. ఇందు కోసం 3 లక్ష 11 వేల 460 పోలియో చుక్కల డోసులను సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. తల్లిదండ్రులు చిన్నారులకు పోలియో చుక్కలు మందు వేయించడంలో వ్యక్తిగత శ్రద్ధ తీసుకుని, పోలియో చుక్కల మందు ఇప్పించడం ద్వారా వారి బిడ్డలు సంపూర్ణ ఆరోగ్యంతో ఎదిగేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిల్లీరావు కోరారు.

నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ చిన్నారులకు క్రమం తప్పకుండా పోలియో చుక్కలు వేయించడం వలన గత ఐదుళ్ళలో ఒక పోలియో కేసు కూడా నమోదు కాలేదన్నారు. అయినప్పటికి ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమాన్ని కొనసాగిస్తు దన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని విధిగా వారి చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని ఆమె కోరారు. మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకొని ఐదేళ్ళ వయసు గల చిన్నారుల వరకు పోలియో చుక్కలు వేసేలా శ్రద్ధ




తీసుకుంటున్నామన్నారు. ఆదివారం మొదటిరోజు ఎంపిక చేసిన కేంద్రాల్లో పోలియో చుక్కలు వేస్తారని, తదుపరి రెండు రోజులు అనగా సోమ, మంగళ వారాల్లో వైద్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవం తం కోసం మురికి వాడలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగిందన్నారు. వైద్యులు, సూపర్ వైజర్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పల్స్ పోలియో కార్యక్ర మంలో పాల్గొంటున్నారన్నారు. నగరంలో సుమారు 1లక్ష 50 వేల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా నిర్ధారించడం జరిగిందని ఆయన తెలిపారు. తొలుత పోలియో బారిన పడి అంగవైకల్యంతో బాలిక పడే ఇబ్బందులను కళ్లకు కట్టినట్లు విజయవాడ విమ్స్ నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు ప్రదర్శించిన వీధి నాటిక ఆహుతులను ఎంతో ఆకట్టుకుంది. పల్స్ పోలియో కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ అధ్యక్షులు డా. జి. సమరం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. యం సుహాసిని, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. అమృత, టిబి కంట్రోల్ అధికారిణి డా. ఉషారాణి, డిప్యూటీ డియంహెచ్‌వో డా. ఇందుమతి, జిల్లా మలేరియా అధికారి డా. మోతీబాబు, డిపియంవో డా. నవీన్, అప్నా అధ్యక్షులు డా. హనుమయ్య, ఐడిసిసి పిడి జి.ఉమాదేవి, చైల్డ్‌లైన్, నర్సింగ్ విద్యార్థులు, ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎమ్‌లు పాల్గొన్నారు.

# నేనూ టీచర్‌నే..

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. గుంటూరులోని స్టెమ్ స్కూల్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన సెమినార్‌లో డా. పెమ్మసాని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో గుంటూరుకు బిషప్ రెవరెంట్ డా. సీహెచ్. భాగయ్య, విజయవాడ బిషప్ రెవరెంట్ డాక్టర్ టి. రాజారావు నుంచి ఆశీర్వాదం అందుకున్నారు. అనంతరం సెమినార్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తన చిన్నతనంలో రావిపాడులోని క్యాథలిక్ స్కూల్లో చదువుకున్నానని, అప్పట్లో ప్రతి ఆదివారం చర్చికి వెళ్లేవాడినని తెలిపారు. విదేశాలలో మెడిసిన్ పూర్తయిన తర్వాత జన్మభూమికి ఏమైనా చేయాలనే తలంపుతో తిరిగి వచ్చానన్నారు. విద్యార్థుల్లో సాధారణంగా




ఆర్థికపరమైన ఇబ్బందులు చాలామందికి ఉంటాయని, వారికి కూడా అందుబాటులో ఉండేలా తన వద్ద ఉన్న మెడికల్ మెటీరియల్ ను జర్నల్ గా చేసి అందించానన్నారు. రాబోయే 30 ఏళ్లు ఇక్కడే ఉండాలని నిశ్చయించుకునే వచ్చానని, స్కూలుకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేలా ప్రయత్నిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సెమినార్ లో బ్రదర్ డాక్టర్ భరత్ రెడ్డి, బ్రదర్ డాక్టర్ భాటియా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పురోభివృద్ధి కోసమే టీడీపీలో చేరాను

(మొదటిపేజీ తరువాయి)

టీడీపీలో చేరారు. శనివారం హైదరాబాద్‌లోని టీడీపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు నివాసానికి కృష్ణప్రసాదు, పలువురు మైలవరం నియోజకవర్గంలోని నేతలు వెళ్లారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదుకి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే వసంతతో పాటు మైలవరం నియోజకవర్గానికి చెందిన స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, టీడీపీలో చేరారు. వారందరినీ పేరు పేరునా పిలిచి, చంద్రబాబునాయుడు కి ఎమ్మెల్యే కృష్ణప్రసాదు పరిచయం చేశారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన పరిశ్రమల ఏర్పాటు కాక, యువతకు ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగ సమస్య తీవ్రతరమవుతుందన్నారు. చంద్రబాబు నాయుడు లోకేష్, పవన్ కళ్యాణ్ సారథ్యంలోని తెలుగుదేశంపార్టీ-జనసేన అధికారంలోకి వస్తే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకునిగా గడచిన ఐదున్నర ఏళ్లలో పార్టీ నిర్మాణానికి ఎంతో కృషి చేశానన్నారు. ఎంత కష్టపడినప్పటికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో తగు ప్రాధాన్యత లేదన్నారు. ముఖ్యంగా నియోజకవర్గ అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయించ లేదన్నారు. చెరువులను రిజర్వాయర్లు అభివృద్ధి చేసేందుకు, నియోజకవర్గంలో ముఖ్యమైన ప్రధాన రహదారుల నిర్మాణానికి, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఎన్నోసార్లు సీఎంకు వెళ్ళినప్పటికీ తను ఇచ్చిన వినతి పత్రాలను బుట్టదాఖలు చేశారన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయలేదన్నారు. మైలవరం నియోజకవర్గ అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమన్నారు. టీడీపీ-జనసేన కూటమి అధికారంలోకి రాగానే మైలవరం నియోజకవర్గ ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి తగిన నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారన్నారు. అందుకే తను ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్నిర్మాణం, పురోభివృద్ధి చంద్రబాబునాయుడు చేతుల్లోనే ఉందన్నారు. ఇది అందరూ గమనించాలన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో తనతో పాటు కలిసి పని చేసిన, గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం అహర్నిశలు శ్రమించి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు చేసి బిల్లులు రాక, వాటికి నిధులు విడుదల చేయకుండా పార్టీ కార్యకర్తలను హింస పెట్టారన్నారు. నానా బాధలు పడిన కుటుంబ సభ్యులంతా తనతోనే ఉన్నారన్నారు. వారంతా తనకు మద్దతు ఇచ్చారన్నారు. ఇక్కడకు రాకుంటే వారం రోజులలో బిల్లులు చెల్లిస్తామని చెప్పారని అన్నారు. అందుకే వారందరూ ఇక్కడకు రాలేదని అన్నారు. వారు ఎక్కడున్నా తన శ్రేయోభిలాషులేనన్నారు. సంక్షేమానికి స్విచ్ నొక్కడం తప్పితే అభివృద్ధికి ఈ ప్రభుత్వంలో తావులేదనే విషయాన్ని అందరూ గుర్తించి తనతో ఏకీభవించారని అన్నారు. ముఖ్యంగా రోడ్లు బాగోక ఏపీలో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రజలంతా ఎన్నో అవస్థలు పడుతున్నారని అన్నారు. రాజధాని విషయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని మరోసారి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ స్పష్టం చేశారు. ఎన్నికల ముందు తన ఇల్లు, ఆఫీస్ ఎక్కడ కట్టుకుంటున్నాను అంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనకు నేరుగా స్వయంగా చెప్పారని ఎమ్మెల్యే వసంత పేర్కొన్నారు. కానీ తర్వాత మాట తప్పి మూడు రాజధానులు ఏర్పాటు అంటూ నిర్ణయం తీసుకున్నారన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు నియోజవర్గ అభివృద్ధికి నిధులిస్తానని కూడా ఇవ్వలేదన్నారు. గత ఎన్నికల్లో అప్పటి మంత్రి దేవినేని ఉమను ఓడించిన తనకు వచ్చే ఎన్నికల్లో ధైర్యంగా ఎదుర్కోవాలంటే కృష్ణప్రసాదుకు మరిన్ని నిధులు ఇవ్వాలని అన్నారు కానీ ఎప్పుడూ నిధులు నివ్వలేదని అన్నారు. నాకు సహకరించి, శాసనసభ్యునిగా గెలిపించిన మైలవరం నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదములు తెలిపారు.

## దుగ్గిరాల ఎస్ఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన బి.మహేంద్ర




దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ బి .మహేంద్ర శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో మహేంద్ర మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తూ బదిలీల్లో భాగంగా దుగ్గిరాల పోలీస్ స్టేషన్కు బదిలీ పై ఇక్కడ పని చేసిన ఎస్ఐ .ప్రతాప్ కుమార్ తాడేపల్లి పోలీస్ స్టేషన్కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేంద్ర మాట్లాడుతూ దుగ్గిరాల మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.

## విద్యా దానం చాలా గొప్పది



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: అన్ని దానాల్లోకెల్లా విద్యా దానం చాలా గొప్పదని జస్టిస్ ఆకుల వెంకట శేష సాయి అన్నారు. గుంటూరు నగర శివారు చౌడవరం కళ్ళం ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం 13వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి జస్టిస్ వెంకట శేష సాయి ముఖ్యఅతిదిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమిష్టిగా కలిసి చర్చించుకుంటే ఎటువంటి సమస్యలైనా పరిష్కరించుకోవచ్చు అని సూచించారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసం గౌరవించే గుణం కలిగి ఉండాలని చెప్పారు. ఎవరితో శత్రుత్వం, విమర్శించే గుణం ఉండకూడదని పేర్కొన్నారు. కళ్ళం కళాశాలలో ప్రతిభగల విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్ అందించే విధానం అభినందనీయమని కొనియాడారు. మరొక అతిథి టెక్ మహేంద్ర రిక్రూట్మెంట్ మేనేజర్ వీరంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. సైన్స్ విభాగానికి చెందిన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు చదువుతోపాటు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని వివరించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కల్లం మోహన్ రెడ్డి, డైరెక్టర్ ఉమా శంకర్ రెడ్డి, కళాశాల ఉపాధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, ప్రిన్సిపాల్ బీఎస్ బి రెడ్డి, ఉపాధి కల్పన అధికారి మాధవరావు, ఏవో కల్లం నవ్య, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి లోడ్ లారీకి తప్పిన అగ్నిప్రమాదపు ముప్పు



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు శివారు మిర్చి యార్డ్ వై జంక్షన్ నుంచి ఏటుకూరు వెళ్లే సర్వీస్ రోడ్డులో మిర్చి లోడు లారీకి శనివారం సాయంత్రం అగ్ని ప్రమాదం నుంచి పెను ప్రమాదం తప్పిపోయింది. ఆ ప్రాంతంలోని ఆగ్రో హార్ట్ రిటైల్ ప్రైవేట్ లిమిటెడ్ గూడెంలో నుంచి మిర్చి లోడు లారీ బయటకు వస్తోంది. ఆ సమయంలో విద్యుత్ తీగలు మిర్చి బస్తాలను తాకడంతో మంటలు చెలరేగాయి. విషయం గుర్తించిన కూలీలు వెంటనే బస్తాలను కిందపడేసి నీళ్లు చల్లారు. అప్పటికే కొన్ని బస్తాలు కాలిపోయాయి. బస్తాలు ఎత్తుగా లోడ్ చేయడం వల్లనే తీగలు తగిలాయని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు గుంటూరు-1 అగ్నిమాపక శాఖ సిబ్బంది, పెట్రోలింగ్ పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి ప్రమాదంపై ఆరా తీశారు. కూలీలు సమిష్టిగా నీటితో మంటలు ఆర్పే ప్రయత్నం చేయకుంటే పెను ప్రమాదం సంభవించి ఉండేది. ఎట్టికెలకు పెను ప్రమాదం తప్పిపోవడంతో లారీ యజమాని, మిర్చి వ్యాపారి ఊపిరి పీల్చుకున్నారు.

## విద్య పై ఒత్తిడి తగ్గించి సృజనాత్మకతను పెంచేందుకు బాలోత్సవం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది



దుగ్గిరాల, మేజర్ న్యూస్ ..విద్యార్థులకు విద్యపై ఒత్తిడి తగ్గి సృజనాత్మకతను పెంచేందుకు బాలోత్సవం ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు . దుగ్గిరాలలోని స్థానిక విద్యా వనరుల కేంద్రంలో. శనివారం బాలోత్సవం పోస్టర్ని అధికారులతో కలిసి ఆవిష్కరించి ప్రసంగించారు .ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ఈనెల 6న దుగ్గిరాల మండలంలోని చిలువూరులో కెవిఎస్ హైస్కూల్లో బాలోత్సవ కార్యక్రమం జరుగు తుందన్నారు. గత 6 సంవత్సరా లుగా రాష్ట్రవ్యాప్తంగా 40 చోట్లకి పైగా గుంటూరు ,విజయవాడ ఒంగోలు వంటి నగరాల్లో బాలోత్సవం కార్యక్ర మాలు నిర్వహించడం జరిగిందన్నారు .మండల స్థాయి లోనీ విద్యార్థుల.లో ఉత్సాహం నింపేందుకు దుగ్గిరాల మండలంలో బాలోత్సవం కార్యక్రమం నిర్వహించడం సంతోషించదగ్గ విషయమన్నారు. సుమారు 30కి పైగా అంశాలలో ఈ బాలోత్సవం జరుగుతుందని మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని. లక్ష్మణరావు అన్నారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ బాలోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే లక్ష్మణరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కే .శ్రీనివా సరావు ప్రధానోపాధ్యాయులు జి .బాలసుందరం ఉపాధ్యాయులు మహమ్మద్ గయా శుద్దిన్ , కే .రాజు, కమిటీ సభ్యులు పిన్నమనేని మురళీకృష్ణ, పి .రవీంద్ర, కే .కామాక్షి కుమార్ , బ్రహ్మేశ్వరరావు, కట్టిపోగు రాజు తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గిరాల తాసిల్దార్ కార్యాలయం ఎదుట రెండవ రోజు పసుపు రైతు లు రిలే నిరాహార దీక్షలు

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల రైలుపేట లోని శుభ 0మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్లో అగ్నిప్రమాదం జరిగి 42 రోజులు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించ నందుకు నిరసనగా రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం రెండోరోజు దుగ్గిరాల తాసిల్దార్ కార్యాలయం ఎదుట పసుపు రైతులు రిలే నిరాహార దీక్ష.ను కొనసాగిస్తున్నారు .కోల్డ్ స్టోరేజ్లో పసుపు పంట నిలువ చేసుకున్న రైతులకు తగిన న్యాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు రిలే నిరాహార దీక్షకు ముఖ్యఅతిథిగా రేపల్లె మాజీ శాసనసభ్యులు ముమ్మనేని వెంకటసుబ్బయ్య, ఎమ్మెల్సీ కె .ఎస్ లక్ష్మణరావు రాష్ట్ర పసుపు రైతు సంఘం కన్వీనర్ జొన్న శివశంకర హాజరై రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు .ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ కోల్డ్ స్టోరేజీలో ప్రమాదం జరిగే రోజులు గడుస్తున్న పటికీ యాజమాన్యం ముందుకు రాకపోవడం విచారకరమన్నారు. రైతుల పేర్లు జాబితా విడుదల



చేయడం సరైనది కాదన్నారు .ఈ విషయంపై రైతులందరూ మూకుమ్మడిగా ఏకమై పరిష్కరించవలసిన సమయం ఆసన్నమైందన్నారు .జిల్లా రైతు సంఘం నాయకులు కళ్లెం రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ జనవరి 19న జరిగిన అగ్నిప్రమాదంలో కోల్డ్ స్టోరేజీ లో ఉన్న సుమారు లక్ష పదివేల బస్తాలు అగ్నికి ఆహుతి అయ్యాయి అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన నివేదిక కోల్డ్ స్టోరేజ్ ఇచ్చిన నివేదికపై రైతు నాయకులు శివశంకర్ మాట్లా డుతూ ప్రమాదం జరిగి రోజులు గడుస్తున్న పటికీ ప్రభుత్వం నుంచి ఎటువంటి సానుకూలమైన స్పందన రాలేదని ,అధికారులను రాష్ట్ర నాయకులు ను కలిసిన స్పందించిన పరిస్థితులు లేక రైతులకు న్యాయం చేసే విధంగా లేవన్నారు .రైతులకు న్యాయం చేసే విధంగా ప్రస్తుత ధర ప్రకారం కోల్డ్ స్టోరేజీ యాజమాన్యం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు ఉపాధ్యక్షులు మొలక శివ సామిరెడ్డి ,రైతు సంఘం నాయకులు వేములపల్లి వెంకటరామయ్య, యార్లగడ్డ బ్రహ్మేశ్వరరావు, నాగ బసవయ్య, సురేష్ ,పానకాల రెడ్డి ,గోవిందరెడ్డి ,పోతురాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్యుకేషనల్ హబ్‌గా అంకిరెడ్డిపాలెం



గుంటూరు, మేజర్ న్యూస్ : విద్యాకాంతులతో పేదరికపు చీకట్లు తొలగిస్తున్న సీఎం జగన్ ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి తాను పుట్టి పెరిగి ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న అంకిరెడ్డిపాలెంను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి ప్రకటించారు. తనతో పాటు గ్రామ పెద్దలు సైతం అంకిరెడ్డిపాలెం అభివృద్ధి కమిటీగా ఏర్పడి అన్ని విధాలుగా గ్రామాభ్యుదయానికి పాటు పడుతున్నట్లు ఆయన వెల్లడించారు. గుంటూరు రూరల్ పరిధిలోని అంకిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ పాఠశాల, జూనియర్ కళాశాల ప్రాంగణంలో మున్నంగి సాంబిరెడ్డి దాతృత్వంతో మధ్యాహ్న భోజనశాల, మున్నంగి మాకిరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు మున్నంగి కిషోర్ రెడ్డి, మున్నంగి అంజిరెడ్డి, లీలావర్ధన్ రెడ్డి దాతృత్వంతో నిర్మించ తలపెట్టిన వాచ్‌మెన్ గది నిర్మాణ పనులకు గ్రామ పెద్దలతో కలిసి ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం గ్రామంలోని ఎలిమెంటరీ పాఠశాలలో నాడు నేడు కింద జరుగుతున్న ప్రగతి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, ఒక్క అంకిరెడ్డిపాలెం గ్రామానికే కాక చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులకు సైతం ఉపయుక్తంగా ఉండేలా జిల్లా పరిషత్ హైస్కూల్, జూనియర్ కళాశాలను అన్ని రకాల వసతులతో ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. తమ సంకల్పానికి గ్రామస్తులు కూడా మేము సైతం అంటూ ఎవరి శక్తి మేర వారు చేయూత అందిస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో పాఠశాలతో పాటు జూనియర్ కాలేజ్ అభివృద్ధికి ఎంత అవసరమైతే అంతా చేసేందుకు తామంతా సిద్ధమన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా తీర్చిదిద్దుతామని ఆయన వివరించారు. దీనికి తగినట్లుగా ఇటు విద్యార్థులు, అటు ఉపాధ్యాయులు అత్యుత్తమ ఫలితాల సాధనకు సిద్ధం కావాలని కోరారు. అబ్దుల్ కలాంను స్ఫూర్తిగా తీసుకుని కష్టపడి కాకుండా ఇష్టపడి విద్యను అభ్యసించాలని విద్యార్థులకు సూచించారు. ప్రధానంగా పాఠశాల ఉపాధ్యాయులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉందన్నారు. అంకిరెడ్డిపాలెం స్కూలుకు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులే కాక గుంటూరు నుంచి కూడా విద్యార్థులు వచ్చి చేరే రీతిలో పాఠశాలకు మంచి పేరు తెచ్చి పెట్టాలని సూచించారు. అంకిరెడ్డిపాలెం పాఠశాలలో చదివితే విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు ఏర్పడుతాయన్న భావన ప్రతి ఒక్కరిలో నెలకొల్పాలని ఆయన పిలుపునిచ్చారు.

## శివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రాలకు ఆర్టీసీ బస్సులు

గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: ఈనెల 8వ తేదీ శివరాత్రి పర్వదినం సందర్భంగా గుంటూరు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 182 ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపిటిఓ ఎం. రవికాంత్ శనివారం తెలిపారు. కోటప్పకొండకు 365, అమరావతికి 17, గోవాడకు 36, శ్రీశైలం 40, క్వారీ 42, బస్సులు నడుపుతున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి వివరించారు. శైవక్షేత్రాలకు వెళ్లే భక్తులు ఆర్టీసీ సేవలు వినియోగించుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.






## ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ అత్యుత్తమ క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిష్పత్తి

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ స్థిరమైన క్లెయిమ్ సెటిల్‌మెంట్ రేషియో ట్రాక్ రికార్డ్‌ను కలిగి ఉంది. 2024 ఆర్థిక సంవత్సరం ప్రారంభ తొమ్మిది నెలలకు చెప్పుకోదగ్గ రీతిలో 98.6 శాతం క్లెయిమ్‌ల సెటిల్‌మెంట్ నిష్పత్తిని కలిగి ఉంది. ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ యొక్క క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తి 98.10 శాతం, రెండో త్రైమాసికంలో 98.14 శాతం, మూడో త్రైమాసికంలో నిష్పత్తి 98.52 శాతంగా ఉంది. ముఖ్యంగా, అన్ని సంబంధిత డాక్యుమెంట్‌లను సమర్పించిన తర్వాత డిసెంబర్ 2023తో ముగిసిన తొమ్మిది నెలల పాటు పరిశోధించని క్లెయిమ్‌ల సగటు క్లెయిమ్ సెటిల్‌మెంట్ టర్నరౌండ్ సమయం 1.3 రోజులు మాత్రమే. 'క్లెయిమ్ ఫర్ ష్యూర్' సర్వీస్ ఇనిషియేటివ్‌ని కూడా ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ కలిగి ఉంది.

## కొత్త రికార్డులను సృష్టించిన ఎన్‌ఎస్‌ఈ




**విజయవాడ మేజర్ న్యూస్ :** నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియాలో వినూత్నమైన నమోదిత పెట్టుబడిదారుల సంఖ్య 9 కోట్లను అధిగమించింది. ఎక్స్ఛేంజ్‌లో నమోదైన మొత్తం క్లయింట్ కోడ్‌ల సంఖ్య 16.9 కోట్లు దాటింది. ఎన్‌ఎస్‌ఈలో ప్రత్యేక పెట్టుబడిదారు రిజిస్ట్రేషన్లు గత కొన్ని సంవత్సరాలుగా వేగవంతమైన ధోరణిని చూశాయి. 6 నుండి 7 కోట్ల ప్రత్యేక పెట్టుబడిదారులు పెరగడానికి తొమ్మిది నెలల సమయం పట్టగా, ఎనిమిది నెలల్లో కోటి పెట్టుబడిదారులు వచ్చారు. 8 నుండి 9 కోట్లకు కేవలం ఐదు నెలలు మాత్రమే తీసుకున్నారు. ఇన్వెస్టర్ బేస్ గత ఐదేళ్లలో మూడు రెట్లు కంటే ఎక్కువ పెరిగింది. ఫిబ్రవరి 2024తో ముగిసే గత ఐదేళ్ల కాలంలో వార్షిక రాబడి నిఫ్టీ 50, నిఫ్టీ 500కి వరుసగా 15.3 శాతం, 17.5 శాతంగా ఉంది.

## చిత్రలేఖనంలో కాకతీయ అపోలో విద్యార్థులకు మెడల్స్



**నందిగామ, మార్చి 2, మేజర్ న్యూస్:** 11 వఆల్ ఇండియా యంగ్ అండ్ చిల్డ్రన్ ఆర్ట్ కాంపిటీషన్ ఎగ్జిబిషన్,డ్రీమ్ వర్క్ ఆర్ట్ గ్యాలరీ సంయుక్తంగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో కాకతీయ అపోలో విద్యాసంస్థలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు చక్కటి ప్రతిభ కనిపించారు. 8 గోల్డ్ మెడల్స్ ను, ఏడు సిల్వర్ మెడల్స్‌ను విద్యార్థులకు కేఎల్ యూనివర్సిటీలో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చదువుతో పాటుగా చిత్రలేఖనంలో కూడా సమానంగా ప్రాధాన్యత ఇవ్వాలని పిల్లలు వారి హావభావాలను చిత్రలేఖనం ద్వారానే వ్యక్తపరుస్తారని.. ఇంత పెద్ద కాంపిటీషన్లో చిన్న చిన్న పిల్లలు వేసిన చిత్రాలు.. ఎంతో ఆకట్టు కున్నాయని అన్నారు.ఈ సందర్భంగా పిల్లలను, ఈ కార్యక్రమానికి ముందుండి నడిపిన ప్రమోద్ కుమార్ పట్నాయక్, లీలా టీచర్లను స్కూల్ చైర్మన్ కాపా రవీంద్రనాథ్ అభినందించారు.

# అభివృద్ధి - సంక్షేమం జగనన్నతోనే సాధ్యం





**కృత్తివెన్ను మార్చి 2 మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జగనన్నతోనే సాధ్యమని పెడన వైఎస్ఆర్సీపీ ఇంచార్జ్ ఉప్పాల రాము, కృష్ణా జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక పేర్కొన్నారు. శనివారం చినపాండ్రాక పంచాయతీ పరిధిలో ప్రజా దీవెన కార్యక్రమాన్ని నిర్వహించారు. గడపగడపకు వెళుతూ పెడన వైసీపీ అభ్యర్థిగా ఉప్పాల రాముని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వెనుకబడిన వర్గాల వారి సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మరల ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు డ్వాక్రా రుణమాఫీ చేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. అమ్మ ఒడి, ఆసరా, చేయూత, విద్యా దీవెన, వసతి దీవెన, రైతు భరోసా తదితర కార్యక్రమాలతో ప్రతి కుటుంబం ఏదో ఒక విధంగా లబ్ధి పొందిందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా ఉంచేందుకు నిరంతరం జగనన్న కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి, నాడు నేడుతో ప్రభుత్వ పాఠశాల రూపు రేఖలు మార్చి విద్యార్థుల కుటుంబాలలో సంతోషం నింపారన్నారు. ఇలా ఎన్నో సంస్కరణలు చేపట్టే నూతన ఒరవడికి నాంది పలికిన మనసున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తమ మద్దతు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్, జడ్పిటిసి మైల రత్నకుమారి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లాటి గంగాధర్, పార్టీ మండల కన్వీనర్ వైదాని వెంకటరాజు, సచివాలయాల కన్వీనర్ కొక్కిలిగడ్డ బాపూజీ, స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ జెల్లా భూపతి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ కూనసాని లక్ష్మోజీ, సర్పంచ్ బాయమ్మ,పెద్ది శ్రీను, జ్యోతి,మేకా శ్రీను, నాగార్జున,పులి భాస్కరరావు, రెహమాన్,మాగంటి సూర్యనారాయణ, మైల రమేష్, దేవస్థానం చైర్మన్ పట్టపు నాగేశ్వరరావు, అర్జున్ పూడి సోమేశ్వరరావు వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**పార్టీ కోసం పనిచేసిన వారిని ఆదుకుంటాం..**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో గృహ సారథిగా పనిచేస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన గాంధీనగరం గ్రామానికి చెందిన జన్యువులు తులసిరావు కుటుంబానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మూడు లక్షల చెక్కును అందించినట్లు ఉప్పాల రాము తెలిపారు. శుక్రవారం పామర్రు సభ అనంతరం తిరిగి వెళుతున్న తరుణంలో మరణించిన కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి వద్దకు తీసుకువెళ్లి ఆర్థిక సహాయం అందేలా పెడన వైసిపి ఇన్చార్జ్ ఉప్పాల రాము ఎంతగానో సహాయం చేశారు. శనివారం చిన్నపాండ్రాక లో జరుగుతున్న ప్రజా దీవెన కార్యక్రమంలో తులసిరావు కుటుంబ సభ్యులకు చెక్కును అందించారు. పార్టీ కోసం పనిచేసే ఎవరినైనా జగనన్న విడిచిపెట్టరని తోడుగా ఉంటూ మనల్ని ముందుకు నడిపిస్తారని కృష్ణాజిల్లా పరిషత్ చైర్మన్ హారిక పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఉప్పాల రాముకు తులసిరావు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# 34వ వారం కొనసాగిన అన్నసంతర్పణ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జనసైనికుల ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం 34 వ వారం కొనసాగింది. ఆంధ్రుల అన్నపూర్ణగా పేరొందిన డొక్కా సీతమ్మను ఆదర్శంగా తీసుకుని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు గరికిపాటి రామ్, వివేక్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ప్రతి శనివారం మధ్యాహ్నం అవనిగడ్డ, కోడూరు రోడ్డులో గల పెట్రోల్ బంక్ వద్ద అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 34వ శనివారం ఎన్.ఆర్.ఐ గుణుకుల సూర్య జనసేన ఆర్థిక సహకారంతో నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమంలో 250 మందికి పైగా నిరుపేదలకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సి సభ్యులు బొప్పణ బాను, జనసైనికులు తోట ఆంజనేయులు, గుడివాక రామాంజనేయులు, తుంగల నరేష్, పప్పుశెట్టి శ్రీను, రోహిత్‌లతో పాటు పలువురు పాల్గొని వారి సేవలందించారు.

# ప్రత్యేక విద్యను బలోపేతం చెయ్యడం అత్యంత అవసరం




**గన్నవరం, మార్చి 2, మేజర్ న్యూస్ :** ప్రస్తుత పరిస్థితులలో సమాజం లో ప్రత్యేక విద్యను బలోపేతం చెయ్యడం అత్యంత అవసరమని గన్నవరం యం.పీ.పీ అనగాని రవి అన్నారు. కంటిన్యూయింగ్ రిహాబిలిటేషన్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాంలో భాగంగా ఫిబ్రవరి 29 నుంచి మార్చి రెండవ తారీకు వరకు ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ టాపిక్ లో సిఆర్ఈ ప్రోగ్రాం ను గన్నవరం హెల్పింగ్ హ్యాండ్స్ డీ.ఈ.డీ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ ట్రైనింగ్ కాలేజి ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల గల బాలలకు ( దివ్యాంగ విద్యార్థులకు) ప్రత్యేక విద్య పై రాష్ట్ర స్థాయిలో శిక్షణ శిబిరం( ప్రత్యేక ఉపాధ్యాయులు) కార్యక్రమం లో శనివారం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమనకు ముఖ్య అతిథిగా విచ్చేసిన గన్నవరం యం.పీ.పీ.అనగాని రవి మాట్లాడుతూ ప్రస్తుతం ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కు ఎంతో ప్రాముఖ్యత ఉందని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు సాధారణ పాఠశాలలలో గణనీయ స్థాయిలో నమోదు అవుతున్నారని, భారత ప్రభుత్వం అందరితో విద్యా అనే భావనను ప్రవేశపెట్టి ప్రతి మండలంలో ఇద్దరు సహిత విద్య ఉపాధ్యాయులను నియమించడం కూడా జరిగిందని, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఉన్న ప్రతి పాఠశాలలోనూ ప్రత్యేక ఉపాధ్యాయుడిని నియమించాలనే మార్గదర్శకాలను కూడా ఈ మధ్య ప్రభుత్వం జారీ చేయడం జరిగిందని సాధారణ పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలు చదువుకోవడం వలన సాధారణ పిల్లలతో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు మమేకమై అనేకాంశాలు నేర్చుకునే అవకాశం ఉంటుందని రవి పేర్కొన్నారు. గన్నవరం ప్రాంతంలో దివ్యాంగులకు హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ చేస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమని ఇలాంటి సంస్థలను సామాజిక బాధ్యతతో ప్రోత్సహించడం అవసరమని రవి తెలిపారు. గన్నవరం మండల గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల హెచ్.యం.నిమ్మగడ్డ రవీంద్ర భవానీ మాట్లాడుతూ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం సాధారణ విద్యార్థులతో పాటుగా దివ్యాంగులకు కూడా విద్యా ఉపాధి లో సమానవకాశాలు ఉన్నాయని, సాధారణ విద్యార్థులు కూడా ప్రత్యేక అవసరాలు గల బాలలను సమానత్వ భావనతో చూసే అలవాటు పెంపొంది సోషల్ ఇంక్లూజన్ సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. భారతదేశంలో స్పెషల్ ఎడ్యుకేషన్ లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు కొరత ఉందని, కాబట్టి మన ప్రాంతంలో హెల్పింగ్ హ్యాండ్స్ స్పెషల్ ఎడ్యుకేషన్ కాలేజి ఉండటం ఎంతో గర్వకారణమని విద్యాధికారి రవీంద్ర భవానీ అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలు చట్టాలు వివిధ వైకల్యాలపై అవగాహన సహిత విద్యా బోధనా విధానాలు, పద్ధతుల మరల అంశాలను శిక్షణ ఇవ్వడం జరిగింది. అనంతరం ప్రత్యేక ఉపాధ్యాయులకు అతిధులకు సర్టిఫికేట్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్, సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వైస్ ప్రెసిడెంట్ జి.జయబాబు, వీనస్ బుక్ సెంటర్ అధినేత మోటమర్రి శేఖర్, ఐకాన్ ఎడ్యుకేషన్ అకాడమీ డైరెక్టర్ వీరబత్తిన అమల్ దాస్, వేమూరి వేణు, రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జనసేన, టీడీపీ గెలుపే లక్ష్యం







## రాష్ట్ర అభివృద్ధి జనసేన, టీడీపీతోనే సాధ్యం

## యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు రావాలంటే జనసేన, టీడీపీతోనే సాధ్యం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి జరగాలన్నా, యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలన్నా జనసేన, టీడీపీ గెలుపే లక్ష్యం అని చిలకలపూడి పాపారావు అలుపెరగని పోరాటం చేస్తున్నారు. గుంటూరు జిల్లా, రేపల్లె మండలం లంకెవానిదిబ్బ సర్పంచ్‌గా రెండు పర్యాయాలు విజయం సాధించిన పాపారావు రాష్ట్ర సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులుగా అగ్నికుల క్షత్రియులలో బలమైన నాయకులుగా అవనిగడ్డ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల నుండి మంచి ఆదరణ పొందుతున్న చిలకలపూడి పాపారావు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి గత సంవత్సరం అక్టోబర్ 1 వ తేదిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో ఆ పార్టీ తీర్థం తీసుకుని నాటి నుండి నేటి వరకు నియోజకవర్గ ప్రజలతో మమేకమవుతూ జనసేన, టీడీపీల గెలుపే లక్ష్యంగా గుడ్‌మార్నింగ్ ప్రోగ్రామ్ నుండి గుడ్‌నైట్ ప్రోగ్రామ్ వరకు జనసేన ఆశయాలను, సిద్దాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళే లక్ష్యంగా పనిచేస్తున్నారు.

సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడిగా సర్పంచ్‌ల సమస్య లపై డిల్లీ వేదికగా అనేక ఉద్యమాలు చేపట్టిన పాపారావు గత సంవత్సరం వారాహి యాత్రలో పవన్ కళ్యాణ్ అవనిగడ్డ విచ్చేసిన సమయంలో భారీ నుండి అతిభారీ ఫ్లెక్లీలు ముద్రించి నియోజకవర్గ ప్రజల నుండి విశేష ఆదరణ పొంది ప్రజలను ఆకర్షించారు. 5 నెలల వ్యవధిలో నియోజకవర్గంలో గతం లో ఏనాడు పొందని ఆదరణ పాపారావు సొంతం చేసుకున్నాడు. జనసేన పార్టీలో చేరిన రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు బిసి నాయకులు నియోజకవర్గంలో అట్టడుగు వర్గాల వారిని కలిసి వారి సమస్యలు తెలుసుకుంటూ మీకు నేనున్నానంటూ జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా తన సాయిశక్తుల కృషి చేస్తూ జనసేన పార్టీని బలంగా ప్రజల్లోనికి తీసుకువెళుతున్నారు. నియోజకవర్గ స్థాయిలో అట్లతద్ది పర్వదినాన్ని పురస్కరించుకుని నాగాయలంక మండలంలో భారీ ఎత్తున ఉయ్యాలలు ఏర్పాటు చేసి ప్రతి ముత్తైదువకు పసుపు, కుంకుమ, గాజులు, రవిక అందేలా ఏర్పాటు చేసి సఫలీకృతులైయ్యారు. అది మొదలుకుని ప్రజల అవసరాలకు అందుబాటులో ఉంటూ డిసెంబర్ నెలలో వచ్చిన వర్షాలకు తీర ప్రాంత గ్రామాల్లోని ఎరుకుల, యానాది కుటుంబాల వారికి దుస్తులు, దుప్పట్లు, రొట్టెలు పంపిణీ చేసి ఆకట్టుకున్నారు. అగ్ని ప్రమాధ బాధితులకు సహాయ సహకారాలు అందించడం, హంసలదీవి తిరునాళ్ళలో భక్తులకు పులిహోర, మజ్జిగ పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలతో ముందుకు వెళుతున్నారు.

లంకెవానిదిబ్బ సర్పంచ్‌గా రెండు పర్యాయాలు గెలుపొందిన పాపారావు ఒక సారి పోటీ లేకుండా ఏకగ్రీ వంగా సర్పంచ్‌గా ఎన్నికైయ్యారు. పాపారావు సేవలను గుర్తించి రాష్ట్రంలోని సర్పంచ్‌లు అందరూ సర్పంచ్‌ల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పాపారావును ఎన్నుకుంటే సమస్యలు పరిష్కారం అవుతాయనే ఉద్దేశ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సర్పంచ్‌లు రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులుగా పాపారావును ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. సర్పంచ్‌ల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన నాటి నుండి సర్పంచ్‌ల సమస్యలపై ఉద్యమాలు చేపడుతూ సమస్యల కోసం డిల్లీ వేదికగా అనేక ఉద్యమాలను పాపారావు చేపట్టారు. డిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను పంచాయితీ రాజ్ శాఖ అధికారులను కలిసి రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీలకు చెందాల్సిన నిధులను ప్రభుత్వ కార్యక్రమాలకు వాడుకుంటుందని దీంతో పంచాయితీలు తీవ్ర దుస్థితికి చేరుకున్నాయని సర్పంచ్‌లు అంతా తీవ్ర మనోవేదనకు గురౌతున్నారని పలు మార్లు కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకువెళ్ళిన ఘనత పాపారావుకే దక్కింది. నియోజకవ ర్గంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా నేనున్నానంటూ ప్రత్యక్షమై తమ శక్తివంచన లేకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. జనసేన పార్టీ బలోపేతా నికి నియోజకవర్గానికి వచ్చిన పాపారావు ఎక్కడ ఎవరిని మర్చిపోకుండా ప్రోటోకాల్ ప్రకారం నాయకులను, కార్యకర్తలను, సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగుతున్నారు.

నియోజకవర్గంలో గతంలో అగ్నికుల క్షత్రియ సమాజిక వర్గానికి చెందిన సైకం అర్జునరావు ఎం.ఎల్.ఏగా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓటమిపాలయ్యారు. నేడు చిలకల పూడి పాపారావు అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గం నుండి ముందుకు వచ్చి జనసేన పార్టీ సిద్దాంతాలను ఆశయాలను ఆరు మండలాల్లోని ప్రజలకు దగ్గర అవుతూ గుడ్ మార్నింగ్ ప్రోగ్రామ్ ద్వారా పర్యటన చేసి ప్రజలతో మమేకమవుతున్నారు. నియోజకవర్గంలో సుమారు 80 వేల పై చిలుకు బిసి సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఉండగా ఎస్.సి., ఎస్.టి ఓటర్లు 40 వేలకు పైగా ఉండగా వీరిలో ముఖ్యంగా 40 వేల మంది అగ్నికుల క్షత్రియులే ఉన్నారు. పాపారావు కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరిని అన్నా, బాబాయ్, తమ్ముడు అంటూ సోదర భావంగా కలుపుకుపోతూ ప్రజలవైపే ఉంటూ పార్టీకి విశేష సేవలందిస్తున్నారు.

## ముస్లీం మైనార్టీ సీనియర్ నాయకులు అబూ టీడీపీకి రాజీనామా



**గుడివాడ, మేజర్ న్యూస్:** ముస్లీం మైనార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఖాసీం(అబూ) టీడీపీకి రాజీనామా చేశారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి వేంకటేశ్వరరావు సమక్షంలో ఆదివారం వైసీపీలో చేరుతున్నట్లు ఆయన ప్రకటించారు. తన రాజకీయ ఎదుగదలకు కారణమైన పిన్నమనేని వెంకటేశ్వర రావు, బాబ్జీ లకు రుణపడి ఉంటానన్నారు. టీడీపీలో ఆదరించిన మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మాజీ ఫ్లోర్ లీడర్ లింగం ప్రసాద్ లకు అబూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ మార్పుకు కారణాలను మాత్రం ఆయన వెల్లడించలేదు.

## రాష్ట్ర అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం: సామినేని



**జగ్గయ్యపేట, మార్చి 2, మేజర్ న్యూస్:** వేదాద్రి గ్రామంలో 76, లక్షల. రూపాయలతో గ్రామ సచివాలయం, వైయస్సార్ రైతు భరోసా కేంద్రం వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ లను రాష్ట్ర ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని, దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి సంక్షేమ రంగాలలో ఆంధ్రప్రదేశ్ ని అగ్రగామిగా నిలిపారని గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం జగనన్న సహకారం చేస్తున్నారని ఉదయభాను అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శరవేగంగా ఏటీ అగ్రహారం ప్రధాన రహదారి

**మొత్తం బడ్జెట్ రూ.22 కోట్లు**

**డ్రెయిన్ల నిర్మాణానికి రూ.4 కోట్లు**

**రూ.6 కోట్లతో రహదారి నిర్మాణం**

**సెంట్రల్ లైటింగ్ కు రూ.68 లక్షలు**

**జీఎస్ బీ రోడ్ల కోసం రూ.కోటి**

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని**

**అధికారులకు పలు ఆదేశాల జారీ**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** దీర్ఘకాలంగా పెద్ద సమస్యగా ఉన్న ఏటీ అగ్రహారం ప్రధాన రహదారి పనులను మరో రెండు, మూడు రోజుల్లో ప్రారంభించబోతున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. ఏటీ అగ్రహారం ప్రధాన రహదారి ప్రాంతాన్ని మంత్రి విడదల రజిని శనివారం సందర్శించారు. పోలేరమ్మ గుడి వద్ద నుంచి తొమ్మిదో లైను వరకు నడుచుకుంటూ వెళ్లారు. మేయర్ కావటి శివనాగమనోహర్‌నాయుడుతోపాటు అధికారులు ఆమెతోపాటు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి మాట్లాడుతూ ఏటీ అగ్రహారం ప్రధాన రహదారి పనులు మరో రెండు, మూడు రోజుల్లో ప్రారంభించి శరవేగంగా పూర్తిచేస్తామని చెప్పారు. ఈ రోడ్డు నిర్మాణం కోసం మొత్తం రూ.22 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. పనులకు సంబంధించి ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తయిందని చెప్పారు. వర్క్ ఆర్డర్ కూడా జారీ చేశామన్నారు. అగ్రిమెంట్ పూర్తయిన వెంటనే రెండు, మూడు రోజుల్లో రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తామన్నారు.

### సర్వాంగసుందరంగా రోడ్డు నిర్మాణం

ఏటీ అగ్రహారం ప్రధాన రహదారిని అత్యంత సర్వాంగ సుందరంగా నిర్మించబోతున్నామని మంత్రి తెలిపారు. చరిత్రలో నిలబడేలా రోడ్డు ఉండబోతోందన్నారు. సెంట్రల్ లైటింగ్, రెండు వైపులా డ్రెయిన్లు, డబుల్ రోడ్డు.. ఇలా ఎంతో ప్రత్యేకంగా ఈ రహదారి ఉంటుందని చెప్పారు. రోడ్డు కిరువైపులా డ్రెయిన్ల కోసం ఏకంగా రూ. 4 కోట్లు ఖర్చుచేస్తున్నామన్నారు. మంచినీటి పైపు లైను ఏర్పాటుకు రూ.1.7 కోట్లు, సెంట్రల్ లైటింగ్ కోసం రూ.68 లక్షలు, జీబీసీ రోడ్ల కోసం రూ.కోటి, ప్రధాన రహదారి కోసం రూ.6 కోట్లు, మిగిలిన మొత్తం నష్టపరిహారం కింద ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. దీర్ఘకాలంగా ఈ రహదారి సమస్య ఉందని, ఎట్టకేలకు పరిష్కరిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఈ ఐదేళ్లలో ఏకంగా రూ.500 కోట్లకుపైగా అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. వాకింగ్ ట్రాక్ లు, పార్కులు, రోడ్లు, డ్రెయిన్లు.. ఇలా అభివృద్ధి కార్యక్రమాలన్నీ చేపడుతున్నామని తెలిపారు. పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని అక్కడ ఉన్న అధికారులను ఆదేశించారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే 5 డివిజన్ల ప్రజలకు ఎంతో ఉపశమనం లభిస్తుందని చెప్పారు.

### ఏటి అగ్రహారం రోడ్డు నిర్మాణం ఓ ఉదాహరణ : మేయర్

గుంటూరు నగరంలో తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఏటీ అగ్రహారం రహదారి ఒక ఉదాహరణగా నిలుస్తుందని మేయర్ కావటి శివనాగమనోహర్ నాయుడు తెలిపారు. దశాబ్దాలుగా నిర్మాణానికి నోచుకోని ఎన్నో రహదారులకు తమ హయాంలో మోక్షం లభించిందన్నారు. కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, పలు ప్రభుత్వ సంస్థల చైర్మన్లు, సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# పేదలకు పండ్లు,బ్రెడ్స్ పంపిణీ



తెనాలిరూరల్,మేజర్ న్యూస్: దేవ, మైకిల్ జన్మదినాన్ని పురస్కరించుకుని అగాపే లవ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూరల్ మండలం కటేవరం గ్రామ పరిధిలోని 14వ వార్డులో నివసించే సంచార జాతుల పెద కుటుంబాలకు శనివారం పండ్లు,బ్రెడ్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి 14వ వార్డు మెంబర్ ఆదిలక్ష్మీ ముఖ్యఅతిధిగా విచ్చేసి మాట్లాడారు.అగాపే లవ్ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు.ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ పల్లికొండ రవికుమార్ మాట్లాడుతూ గత ఏళ్ల నుంచి సమాజానికి ఎంతో సేవ చేస్తున్నామని,భవిష్యత్ లో అనేక సేవ కార్యక్రమాలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సు జి.శ్రీలత,ఆశావర్కర్ రమాదేవి పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ను ఢీకొన్న కారు తప్పిన ఘోర ప్రమాదం




పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణ శివారులోని వివర్స్ కాలనీ వద్ద శుక్రవారం అర్ధ రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చీరాల నుంచి గుంటూరు వెళుతున్న కారు అతివేగంతో పొన్నూరు నుంచి బాపట్ల వైపు ఎదురుగా బియ్యం లోడుతో వస్తున్న ట్రాక్టర్ ను ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు బెలూన్ ఓపెన్ కావడంతో కారులో ఉన్న వ్యక్తులకు ఎటువంటి ప్రమాదం జరగలేదు. ట్రాక్టర్ డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ప్రమాద సంఘటనపై పొన్నూరు అర్బన్ సీఐ పి.భాస్కర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మీడియా కు తెలిపారు.

# రాష్ట్రంలో అరాచకపాలన సాగుతోంది...జనసేన నేతల విమర్శ

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మల్లవరంలో మంచినీళ్లు పట్టుకునేందుకు వచ్చిన ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన బాణావత్ సామునిబాయ్ ని వైసీపీ నేత ట్రాక్టర్ తో ఢీ కొట్టి చంపటం అమానుషమని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని ఎలాంటి క్రిమినల్స్ చేతిలో పెట్టారో ప్రజలు ఆలోచించాలని ఆయన కోరారు. శనివారం 22 వ డివిజన్ పరిధిలోని శ్రీనివాసరావుతోట , వడ్డెర గూడెం , కార్మికుల కాలనీలో పొత్తుని గెలిపిద్దాం – రాష్ట్రాన్ని కాపాడుకుందాం కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అరాచకాల గురించి , విధ్వంసమైన వ్యవస్థల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ మాట్లాడితే నా యస్సిలు అంటూ ముఖ్యమంత్రి నయవంచక ప్రేమను ఒలకపోస్తున్నారని దుయ్యబట్టారు. ఎస్సి ఎస్టీల ప్రాణాలకు వైసీపీ ప్రభుత్వంలో భద్రత లేదన్నారు. జగన్ రెడ్డి చిరునవ్వు వెనుక కనిపించని శాడిజం ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి క్రిమినాలిటీని భరించలేక కన్న తల్లే అతన్ని విడిచి వెళ్లిపోయిందన్నారు. అధికారం కోసం బాబాయ్ ని చంపించినోడికి , ఆస్తి కోసం సొంత చెల్లిని తరిమేసినోడికి పేదల మీద ప్రేమ ఉంటుందనుకోవటం మన భ్రమ అన్నారు. ఒకవైపు రాష్ట్రంలో అరాచకాలు సృష్టిస్తూనే మరోవైపు సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాడని మండిపడ్డారు. లక్షల కోట్ల అప్పు తెచ్చి కొంత పేదలకిచ్చి మిగతావి వైసీపీ నేతలు జేబులు నింపుకున్నారని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల్లో నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు , పోరాట పటిమ ఉన్న యువ నాయకుడు పవన్ కళ్యాణ్ ల నాయకత్వం రాష్ట్రానికి అవసరమన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన చారిత్రక అవసరం ప్రతీ ఒక్కరిపై ఉందని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్, జనసేన టీడీపీ నాయకులు సయ్యద్ షర్ఫుద్దీన్, షేక్ నాగూర్, ఆదాం, మిద్దె నాగరాజు, కోలా మల్లి, కొలసాని బాలకృష్ణ, నండూరి స్వామి, పోతురాజు, పగిడిపోగు రమేష్ , చింతకాయల సాయి, రాసంశెట్టి బుజ్జి, వడ్డె సుబ్బారావు, సాధిక్, ఉదయ్ చంద్ర, షేక్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# బాబు తో నేన వాట్సాప్ గ్రూపులో భాగస్వామ్యం అవ్వండి - మొహమ్మద్ నసీర్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు తూర్పు నియోజకవర్గం 51 డివిజన్ వెంగయ్య నగర్‌లో మహిళలతో స్థానిక టీడీపీ నాయకులతో కలిసి సమావేశం అయిన గుంటూ రు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్ ఈ సందర్భంగా నసీర్ గారు మాట్లాడుతు రాష్ట్ర అభివృద్ధి లో భాగస్వామ్యం అయ్యే విధంగా ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ రాష్ట్రం తో పాటు గుంటూరు తూర్పు నియోజకవర్గంలో నూతనం గా ప్రారంభించిన గుంటూరు తూర్పు బాబు తోనేను అనే వాట్సప్ గ్రూప్‌లో నియోజకవర్గం ప్రజలదరు భాగస్వామ్యం కావాలని దీనివల్లి ప్రతి ఒక్కరి సమస్యలు ను నేరుగా బాబు గారికి చేరే విధంగా ఈ డిజిటల్ గ్రూప్ ని ఏర్పాటు చేయటం జరిగిందని అలాగే ముఖ్యంగా బాబు గారు సంక్షేమ పధకాలలో మహిళలకు పెద్ద పీట వేశారని ఆడపడుచులందరికి అన్నగా బాబు గారు వారికీ అండగా ఉండబోతిన్నారని ప్రతి ఒక్క ఓటరుకి దీని గురించి చైతన్యం తెచ్చే అందరిని ఈ గ్రూప్ లో జాయిన్ చేపించాలని టీడీపీ నాయకులుకి బాధ్యత తీసుకోవాలి తెలిపారు ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ ముప్పవరపు భారతి, శంకర్,గోళ్ళ ప్రభాకర్, గొట్టి పాటి వెంకట్రావు, గంగులురి నవీన్, ఆనంద్, పొదిలి రమేష్, ఏలూరి నాగేశ్వరావు, మల్లెంపూడి శ్రీనివాస్ రావు, నాయుడు మధు, కుర్మయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుడు అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదు



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణంలోని పాత పొన్నూరు 26వ వార్డులో గల సోషల్ వెల్ఫేర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు విద్యార్థిని లపై అసభ్యకరంగా ప్రవర్తించటంపై చిన్నారులు తల్లిదండ్రులకు ఫిర్యాదు నేపథ్యంలో శనివారం పాఠశాలకు వచ్చిన తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకో వాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. సమాచా రం తెలుసుకున్న పొన్నూరు ఎంఈఓ రుద్రపాటి శోభాచంద్ పాఠశాలకు వచ్చి విచ్చరించారు. తల్లితండ్రులు ఫిర్యాదును డీఈఓ కు పంపుతున్నట్లు మీడియాకు తెలిపారు. అనంతరం తల్లిదండ్రులు ఉపాధ్యాయుడిపై అర్బన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని పాత పొన్నూరు సోషల్ వెల్ఫేర్ ప్రాథ మిక పాఠశాలలో ఉపాధ్యాయుడు విద్యార్థినిలపై అసభ్యకరంగా ప్రవర్తించటంపై చిన్నారులు తల్లిదం డ్రులకు ఫిర్యాదు నేపథ్యంలో శనివారం పాఠశా లకు వచ్చిన తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయుడు ప్రవర్తనను మీడియాకు వెల్లడించారు. ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. సమాచారం తెలుసు కున్న పొన్నూరు ఎంఈఓ రుద్రపాటి శోభా చంద్ పాఠశాలకు వచ్చి తల్లిదం డ్రులను, విద్యార్థులను విచారించారు. తల్లిదండ్రుల వద్ద ఫిర్యాదు స్వీకరించి డిఈఓ కు పంపుతున్నట్లు మీడియాకు తెలిపారు. అనంతరం తల్లిదండ్రులు పొన్నూరు అర్బన్ పోలీస్ స్టేషన్లో ఉపాధ్యాయుడి పై ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఉపాధ్యాయుడిని అదుపులో తీసుకు న్నట్లు సమాచారం. గతంలో కూడా ఈ ఉపాధ్యా యుడిపై ఇలాంటి ఆరోపణలు చాలా ఉన్నట్లు వినికిడి. గతంలో ఇతనిపై పొన్నూరు టౌన్ స్టేషన్లో కేసు కూడా ఉన్నట్లు సమాచారం.

# సమరానికి సన్నద్ధం కావాలి - రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఎన్నికల సమరం వచ్చేసిందని, నాయకులు సిద్ధం గా ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పిలుపునిచ్చారు. గుంటూరు చంద్రమౌళినగర్ ప్రధాన రహదారిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం మంత్రి విడదల రజిని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కార్పొరేట్లు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, మండల ఇన్‌చార్జిలు, ఇతర ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మద్దాలి గిరి, మేయర్ కావటి శవనాగమనోహర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. పేదలకు మేలు జరగాలంటే జగనన్నే ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. అద్దంకిలో ఈ నెల పదో తేదీన జరగనున్న సిద్ధం సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు. నాయకులంతా ఆయా డివిజన్లలో ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరి సమస్యలను పరిష్కరిం చడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ టీడీపీ నాయకులు జిమ్మిక్కులకు పాల్పడుతుంటారని, వాటిని తిప్పికొ ట్టాలని దిశానిర్దేశం చేశారు. ఓటరు జాబితాలో దొంగ ఓట్లను గుర్తించాలని తెలిపారు. టీడీపీ పెద్ద ఎత్తున దొంగ ఓట్లను చేర్పించిందనే ఆరోపణలు ఉన్నాయని, వాటిని గుర్తించాలని సూచించారు. పార్టీకి చెందిన ప్రతినాయకుడు అప్రమత్తంగా ఉండాల్సిన సమయం ఇదని పేర్కొన్నారు. ప్రజ లంతా జగనన్న పరిపాలననే కోరుకుంటున్నారని చెప్పారు. ప్రజల అభిలాషకు తగినట్లుగా గొప్ప ప్రభుత్వాన్ని మరోసారి ఏర్పాటుచేసుకునే విధంగా కృషి చేయాలని కోరారు. గెలుపే లక్ష్యంగా పనిచేద్దాంః ఎమ్మెల్యే మద్దాలి గిరి గుంటూరు పశ్చిమలో ఈ సారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే మద్దాలి గిరి తెలిపారు. జగనన్న పాలనలో సంక్షేమ పథకాల ఫలాలు ఇంటింటికీ అందాయని చెప్పారు. ప్రజలకు ఈ విషయాన్ని గుర్తిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మేయర్ కావటి శివనాగమనోహర్‌నా యుడు మాట్లాడుతూ గుంటూరు నగరంలో వందల కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. రోడ్లు, డ్రెయిన్లు, మౌలిక సదుపాయాల విషయంలో ఎక్కడా రాజీ లేకుండా పనిచేశామన్నారు. ఈ విషయా లపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్డివిజన్ల కార్పొరేటర్లు, అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చా ర్జిలు, మండల ఇన్‌చార్జిలు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేడు వికలాంగులకు ఉచిత క్యాంప్ - కృత్రిమ కాళ్లు, చేతులు అందజేత

గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: వికలాంగులకు ఉచిత క్యాంపు ద్వారా జైపూర్ కృత్రిమ కాళు ,, చేతులు అందజేస్తున్నట్లు గుంటూరు మండలం లాలుపురం గ్రామానికి చెందిన మంచాల రామయ్య శనివారం తెలిపారు. బుడంపాడు రోడ్డు ఆంధ్ర ముస్లిం కళాశాల సమీపంలోని ఎల్లా గోడౌన్స్ లో క్యాంపు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శిబిరం ఉదయం 8 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతుందన్నారు. కృత్రిమ కాళ్లు, చేతులతో పాటు వీల్ చైర్లు, వాకర్స్, కాలిపర్స్ లను ఉచితంగా అందిస్తున్నట్లు రామయ్య వివరించారు.

# ఎన్నికల నోడల్ అధికారులు సక్రమంగా విధులు నిర్వహించాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి నియమించిన నోడల్ అధికారులు వారి విధులు , నిర్వర్తించాల్సిన బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి వుంటే ఎన్నికల విధుల నిర్వహణ సులభంగా వుంటుందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం కలక్టరేట్ లోని వీసి సమావేశ మందిరంలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, సోషల్ మీడియా కమిటీ , ఐటీ సెల్ కమిటీ, డిస్ట్రిక్ట్ ఎక్స్పెండీచర్ మానిటరింగ్ కమిటీ, సి -విజిల్, 1950 కాల్ సెంటర్, కంప్లైంట్ సెల్, కంట్రోల్ రూమ్ లలో విధులు కేటాయించిన నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపధ్యంలో అందుకు సన్నద్ధతగా వివిధ టీములకు నోడల్ అధికారులుగా విధులు కేటాయించడం జరిగిందన్నారు. వారందరూ ఎన్నికల నియమావళిని, విధి విధానాలను బాగా ఆకళింపు చేసుకొని ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాల్సి వుంటుందని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో సోషల్ మీడియా, ఈ పేపర్లు, అండ్ కేబుల్ నెట్‌వర్క్‌తో సహా టీవీ, రేడియో ఛానెల్‌లు, ఆడియో -వీడియో డిస్‌ప్లేలు, సినిమా హాళ్లు , ఇంటర్నెట్ ఆధారిత మీడియా, వెబ్‌సైట్‌ల ద్వారా ప్రసారమయ్యే రాజకీయ ప్రకటనల కోసం మీడియా సర్టిఫికేషన్ మరియు మానిటరింగ్ కమిటీ పర్యవేక్షణ చేయవలసి ఉంటుందన్నారు. సోషల్ మీడియా లో ఫేక్ న్యూస్ మరియు తప్పుడు ప్రచారాన్ని పరిశీలించాల న్నారు. సామాజిక మాధ్యమాలను ఎలా వినియో గించాలో ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేస్తుం దని, ఎన్నికలలో అందరికీ సమాన అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమ యంలో నిర్వహించే తనిఖీల్లో నగదు , బంగారం సీజ్ చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనల పై క్షేత్రస్థాయి అధికారులకు అవగాహన కల్పించాలన్నారు. నోడల్ అధికారులు ఎన్నికల నియమావళిని పూర్తిగా చదివి వాటిపై అవగాహన పెంచుకొని ఎన్నికల విధులు నిర్వహించాల్సి వుంటుందని సూచించడం జరిగింది. ఎన్నికల కమిషన్ వారి నియమ నిబంధనల మేరకు ఎన్నికల విధులు కేటాయించిన ప్రతి అధికారి బాధ్యతగా పని చేయాలన్నారు. ఎన్నికల విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతలు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పెద్ది రోజా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.స్వాతి, ఆర్డిఓ శ్రీఖర్ , ఎంసి ఎంసి కమిటీ సభ్యులు ఆర్. రమేష్ చంద్ర, ఎం.పి.రవి శంకర్, ఎం.సాంబశివ రావు, అబ్దుల్ రఫీక్, వివిధ కమిటీల నోడెల్ అధికారులైన జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడి సువార్త , చేనేత జౌళి శాఖ ఏడి వనజ, జిల్లా టూరిజం అధికారి నాయుడమ్మ, తదితర నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పైన ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యాలయం నందు జిల్లా మహిళా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా అధ్యక్షత వహించారు. ఉద్యోగుల సమస్యల పైన ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, గత మూడు సార్లుగా ఉద్యోగ సంఘాల నాయకుల్ని ఆహ్వానించి ఎటువంటి ఫలితం లేకుండా చేశారని చాంద్ భాష అభిప్రాయపడినారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పైన సమీక్షించి, చిత్తశుద్ధితో వ్యవహరించి పరిష్కరించాలని కోరారు. అలా జరగని పక్షంలో ప్రభుత్వ ఉద్యోగులు ఆందోళనకు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చినటువంటి హామీలన్నిటిని నెరవేర్చే దిశగా సమీక్ష నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చాంద్ భాషా అన్నారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు పద్మావతి మాట్లాడుతూ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న డిఏ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, సిపిఎస్ ను రద్దు అలాగే IR 30% ప్రకటన చేయాలని, GPF బకాయిలను వెంటనే చెల్లించాలని చేయాలని తెలిపారు. జిల్లా మహిళా విభాగం కార్యదర్శి సుమిత్ర దేవి మాట్లాడుతూ ఉద్యోగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని అభిప్రాయపడ్డారు పెండింగ్లో ఉన్న సరెండర్ లీవ్ బిల్లులు, మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులను చెల్లించాలని ఇప్పటికైనా ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని I.R 30% ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్ర మంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా, జిల్లా కార్యదర్శి శివారెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు పద్మావతి, మహిళా విభాగం జిల్లా కార్యదర్శి సుమిత్రాదేవి, మహిళా విభాగం సహాధ్యక్షురాలు హేమలత, షబానా, నీలిమ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జీవి రమణ కరిముల్లా షాఖాదరి, నగర శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, పెద రత్తయ్య, భరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# హూ కిల్డ్ బాబాయ్.. జగన్ ఇప్పటికైనా చెప్పాలి: చంద్రబాబు





గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్రాన్ని కాపాడుకొనేందుకు ప్రజలంతా సిద్ధం కావాలని తెదేపా అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం లోని దాచేపల్లిలో ఏర్పాటు చేసిన 'రా.. కదలిరా' సభలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరా యలు తెదేపాలో చేరారు. ఆయనకు చంద్రబాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పల్నాడు జిల్లాలో తలపెట్టిన వాటర్‌గ్రిడ్, వరికిపుడిసెల ఎత్తిపోతలను ఏడాదిలోగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా అభివృద్ధికి తమ వెంట నడవాలని కోరారు. "కార్యకర్తలను కాపాడుకునేందుకు యరపతినేని ఎన్నో త్యాగాలు చేశారు. వచ్చే ఎన్నికల్లో కులమతాలకు అతీతంగా ఓటు వేయాలి. వైకాపా ప్రభుత్వం పనైపోయిందని పోలీసులు కూడా గ్రహించాలి. హూ కిల్డ్ బాబాయ్.. జగన్ ఇప్పటికైనా సమాధానం చెప్పాలి. బాబాయ్‌ను ఎవరు చంపారో చెప్పిన తర్వాతే ఓట్లు అడగాలి. హత్యలు చేసేవారు రాజకీయాలకు పనికిరారని, ఎంతో బాధతో అన్న పార్టీకి ఓటు వేయొద్దని మీ చెల్లే చెప్పింది. సొంత చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వని వ్యక్తి.. రాష్ట్ర ప్రజలకు న్యాయం చేస్తాడా? టిష్యూ పేపర్‌లా వాడుకుంటారు.. జగన్‌ది యూజ్ అండ్ త్రో విధానం. మరో 40 రోజుల్లో జగన్‌ను ఇంటికి పంపేందుకు జనం సిద్ధంగా ఉన్నారు. బెంగళూరు, ఇడుపులపాయ, కడప, హైదరాబాద్, తాడేపల్లిలో జగన్‌కు ప్యాలెస్‌లు ఉన్నాయి. అవన్నీ సరిపోక రుషికొండలో మరో ప్యాలెస్ కట్టారు.

**పల్నాడు జిల్లాలో నరహంతకులను వదిలిపెట్టేది లేదు..**

తెదేపా, జనసేన పార్టీల్లో కోవర్టులను పెట్టారు. పవన్, నా ఆలోచనలు ఒక్కటే.. మాలో విభేదాలు సృష్టించలేరు. అప్పులు చేయడం తెలిసిన పార్టీ వైకాపా.. సంపద సృష్టించి ఆదాయం పెంచడం తెలిసిన పార్టీ తెదేపా. పల్నాడు జిల్లాలోని నరహంతకులను వదిలిపెట్టేది లేదు. తీవ్రవాదులు, ముఠా నాయకులను అణచివేసింది మేమే. ఈ జిల్లాలో 30మంది తెలుగు తమ్ముళ్లను పొట్టన పెట్టుకున్నారు. కోడెలను వేధించి ఆయన మృతికి కారణమయ్యారు. తాగునీటికోసం వచ్చిన ఎస్టీ మహిళను ట్రాక్టర్‌తో తొక్కించి చంపారు. పలు గ్రామాల ప్రజలు ఊర్లు వదిలిపోయారు. అభివృద్ధికి మారు పేరు తెదేపా.. విధ్వంసానికి చిరునామా వైకాపా. ఏ తప్పూ చేయని ప్రత్తిపాటి శరత్‌ను అరెస్టు చేశారు. జగన్ చేసిన తప్పులకు ఎన్ని సంవత్సరాలు జైల్లో ఉంచాలి? బెదిరింపులకు భయపడేవారు ఇక్కడ ఎవరూ లేరు. పులివెందుల పంచాయితీ చేస్తే కుర్చీని మడిచి మీ ఊరికి పంపిస్తాం" అని హెచ్చరించారు.

# చంద్రబాబును కలిసిన మన్నవ



గుంటూరు, మేజర్ న్యూస్ : గురజాల నియోజకవర్గం లోని దాచేపల్లిలో జరిగిన కదిలి రా... బహిరంగ సభలో పాల్గొని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కి పుష్పగుచ్ఛం అందజేసిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ నాయకులు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి నాయకులు మన్నవ మోహన కృష్ణ పలువురు తెదేపా నాయకులు.

# ఇరువురు బైకుల దొంగలు అరెస్ట్



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు నగర ప్రాంతంలో బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ఇరువురు వ్యక్తులను శనివారం కొత్తపేట పోలీసులు అరెస్ట్ చేశారు. గుంటూరు లాలాపేట చిన్న బజార్ కు చెందిన జానీ భాష, హైదరాబాద్ కు చెందిన మహంకాళి వెంకటేష్ లను అరెస్ట్ చేసి ఆరు బైక్ లను స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారు రూ.4 లక్షల ఉంటుందని సీఐ అన్వర్ బాషా తెలిపారు. ముద్దాయిలు జల్సాలకు అలవాటు పడి అరిగిపోయిన తాళాలతో బైక్ లను చోరీ చేసే వారిని సిఐ పేర్కొన్నారు.

# బాపట్లలోని మైక్రాల్ ఆర్ డి హాచరీస్‌లో



గుంటూరు, మేజర్ న్యూస్ : బాపట్లలోని మైక్రాల్ ఆర్ డి హాచరేస్ సంస్థ ఫిషరీస్ శాఖ వారి నుండి అనుమతులు లేకుండా, రికార్డ్స్ లో వ్రాయకుండా రొయ్య పిల్లలను కొని అక్రమ వ్యాపారం చేస్తున్నారని శనివారం సమాచారం అందింది , రాష్ట్ర విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ ఇనస్పెక్టర్ జనరల్ ఆదేశముల మేరకు గుంటూరు రీజనల్ విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ ఎస్.పి. కె.ఈశ్వరరావు పర్యవేక్షణలో శనివారం రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ అధికారులు స్థానిక ఫిషరీస్ ఇనస్పెక్టర్ తో కలసి బాపట్లలోని మైక్రాల్ ఆర్డీ హాచారీస్ తనిఖీ చేయగా పలు చట్ట ఉల్లంఘనల ను కనుగొనినారు. నిబంధనల ప్రకారం రొయ్య పిల్లలను కొని, 100 రోజులు పెంచి, ఆహారం కోసం తినటానికి మాత్రమే అమ్మాల్సి ఉండగా, సదరు సంస్థ రొయ్యపిల్లలను కొని, 7 నుండి 10 రోజులు పెంచి, తిరిగి మరల రిజిస్టర్ కానటువంటి రైతులకు అమ్మటం ద్వారా నిబంధనలు ఉల్లంఘించారని గుర్తించారు న (2) సంస్థ వారు చట్ట ప్రకారం ఉండాల్సిన రిజిస్టర్ లను అన్నింటినీ సక్రమంగా నిర్వహించుట లేదు. (3) గోడౌన్ తనిఖీ చేయగా, కాలం చెల్లిన మందు నిల్వ ఉంచి నట్లు కనుగొని, సదరు నిల్వలను, అక్వా కల్చర్ ఇన్స్పెక్టర్ రవీంద్ర కు అప్పగించి నారు. పై తెలిపిన ఉల్లంఘన లపై, సదరు సంస్థకు నోటీసులు ఇచ్చి, చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ అధికారులు ఫిషరీస్ అధికారులను ఆదేశించారు. పై తనిఖీలలో విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ వ్యవసాయ అధికారి కె. రమణ కుమార్, ఇన్స్పెక్టర్ శ్రీహరి రావు, స్థానిక ఫిషరీస్ ఇనస్పెక్టర్ రవీంద్ర మరియు ఇతర సిబ్బంది పాల్గొనినారు.

# పరిశ్రమలకు ప్రభుత్వం ప్రోత్సాహకం

## జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి వెల్లడి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** జిల్లాలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల సర్వే ప్రభుత్వ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సక్రమంగా పూర్తి చేసేలా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె ఎస్ జవహర్ రెడ్డి కి తెలిపారు.

శనివారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కే.ఎస్.జవహర్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళ పథకం స్థలాల రిజిస్ట్రేషన్, రీ సర్వే, వేసవిలో త్రాగునీటి సరఫరా, ఉపాధి హామీ పథకం పనులు, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణం, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు, ఎంఎస్ఎంఈల సర్వే తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కే.ఎస్.జవహర్ రెడ్డి జిల్లాల వారీగా సమీక్ష నిర్వహించి సూచనలను జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ కార్యాలయం వీసీ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి, డిఆర్ఓ పెద్ది రోజాతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 1,40,000 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ఉన్నాయని, గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోనే 20,000 వరకు ఉన్నాయన్నారు. ఏపీ ఎంఎస్ఎంఈ ఏకీకృత పోర్టల్ లోకి జిల్లాలోని ఎంఎస్ఎంఈ పరిశ్రమల వివరాలు నమోదుకు నిర్వహిస్తున్న సర్వేపై సచివాలయ ఎమినిటీస్, ఇంజనీరింగ్ సెక్రటరీలకు ఇప్పటికే శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు. పరిశ్రమల శాఖతో పాటు, టెక్స్టైల్, నైపుణ్యాభివృద్ది తదితర శాఖలను భాగస్వామ్యం చేస్తూ సర్వేను సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సర్వే జరుగుతన్న తీరును ప్రతిరోజు పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు అందించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె ఎస్ జవహర్ రెడ్డి కి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు మదన మోమన్ శెట్టి, డిప్యూటీ డైరక్టర్ సుధాకర్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ గోపికృష్ణ, సిపిఓ శేషశ్రీ, డియం అండ్ హెచ్ ఓ డా.విజయలక్ష్మీ, డిఐపియం రత్నమన్మోహన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారులదే కీలక పాత్ర





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారులది కీలక పాత్ర అని, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు సెక్టోరల్ అధికారుల ఎన్నికల సజావుగా జరగడానికి భాధ్యత తీసుకోవాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ కీర్తి చేకూరి తెలిపారు. సాదారణ ఎన్నికల విధులపై సెక్టోరల్, రూట్ అధికారులకు అదనపు కమిషనర్ పశ్చిమ నియోజకవర్గ ఈఆర్ఓ కె.రాజ్యలక్ష్మీతో కలిసి శనివారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 22 మంది సెక్టోరల్, 22 మంది రూట్ అధికారులకు విధులు కేటాయించామన్నారు. ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన నాటి నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వస్తుందని, సెక్టోరల్ అధికారులు ముందుగా తమకు కేటాయించిన ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలన్నారు. సెక్టోరల్ అధికారులు ముందుగా ఎన్నికల సంఘం నిబందనలు, మార్గాదర్శకాలతో కూడిన హ్యాండ్ బుక్ ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సూచించారు. ఎన్నికల కోడ్ వచ్చిన అనంతరం జిఎంసిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామన్నారు. సెక్టోరల్ అధికారులు పోలింగ్ కేంద్రాల పరిశీలనకు వెళ్లినప్పుడు స్థానిక బిఎల్ఓలు అందుబాటులో ఉంటారని, పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల కమిషన్ నిబందనల మేరకు రూపొందించిన చెక్ లిస్టు మేరకు పోలింగ్ కేంద్రాల్లో వృద్ధులకు, వికలాంగులకు, వీలుగా ర్యాంపులు, విద్యుత్, త్రాగునీటి సరఫరా, మరుగు దొడ్లు వంటి కనీస వసతులపై రిపోర్ట్ ఇవ్వాలన్నారు. శనివారం సాయంత్రానికి పోలింగ్ స్టేషన్ నంబర్, పేరు, ప్రాంతం, బిఎల్ఓ, రూట్ ఆఫీసర్, మ్యాప్ తదితర వివరాలతో ప్రత్యేకంగా సెక్టోరల్ అధికారులతో ఏర్పాటు చేసిన వాట్స్ అప్ గ్రూప్ లో పోస్ట్ చేస్తామన్నారు. ఎన్నికల సంఘం ఈ పర్యాయం నూతనంగా క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో లోపల, వెలుపల వెబ్ క్యాస్టింగ్ చేయాలని నిర్ణయం చేసిందని, అందుకు తగిన విధంగా విద్యుత్ లైన్, కేబుల్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నదీ లేనిదీ పరిశీలించాలన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో ఏ సమస్య ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఏఆర్ఓ నిరంజన్, ఏఈఆర్ఓ ప్రదీప్ కుమార్, మేనేజర్ శివన్నారాయణ, ఎన్నికల విభాగ సూపరిండెంట్లు సాంబశివరావు, ప్రసాద్, పద్మ, సెక్టోరల్ అధికారులు, రూట్ అధికారులు, వివిధ విభాగాల సూపరిండెంట్లు పాల్గొన్నారు.

# జయహో బీసీ బహిరంగ సభను జయప్రదం చేయండి





**నందిగామ, మార్చి 2, మేజర్ న్యూస్ :** పట్టణం లోని కాకాని నగర్ తంగిరాల సౌమ్య కార్యాలయంలో ఈ నెల 5 వ తారీఖు నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా బహిరంగ ప్రదేశంలో నారా చంద్రబాబునాయుడు జయహో బీసీ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలనీ కోరుతూ రాష్ట్ర,జిల్లా,/నియోజకవర్గ, మండల స్థాయి తెదేపా బీసీ సెల్ నేతలతో తెలుగుదేశం జనసేన పార్టీ నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య సమావేశం నిర్వహించారు. అనంతరం నందిగామ ఆర్డీవో కి తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా బీసీ సామాజిక వర్గ ప్రజానీకానికి బీసీ కార్పొరేషన్ ద్వారా రావలసిన నిధులను తక్షణమే మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బీసీల పుట్టినిల్లు,బడుగు బలహీన వర్గాలను టిడిపి ఆదరించింది.రూ 75,760 కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించారు.ఆదరణ లాంటి 30 పైగా బీసీ సంక్షేమ పథకాలు రద్దు చేశారు.రిజర్వేషన్లు 34% నుండి 24% తగ్గించి బీసీలకు 16,800 రాజ్యాంగ బద్ద పదవులు దూరం చేసింది.ఈ నాలుగున్నర ఏళ్లలో 70 వేలకు పైగా బీసీ బ్యాక్ లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయలేదు.బీసీల హక్కులను కాలరాసిన పార్టీ వైఎస్సార్ పార్టీ, మరలా బడుగు బలహీన వర్గాల జీవితాల అభ్యున్నతికై మన చంద్రన్న రావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న బీసీ సంఘం నాయకులు వై నూకానమ్మ, వీరంకి వీరస్వామి, మన బోతుల శ్రీరామ, దాసరి ఏసుప్రభు, లక్ష్మీనారాయణ, కాసర్ల లక్ష్మీనారాయణ, దుద్దుకూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## పెదపట్నం గ్రామ పంచాయతీలో ఘనంగా పేర్ని కిట్టు పుట్టినరోజు వేడుక

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం శాసనసభ వైఎస్ఆర్సిపి అభ్యర్థి కాబోయే ఎమ్మెల్యే పేర్ని కృష్ణమూర్తి పుట్టినరోజు వేడుక పెదపట్నం గ్రామ పంచాయతీలో గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ గడిదేసు బాలదేసు, గడిదేసు రాజు, గ్రామస్తులు కేక్ కట్ చేసి పేర్ని కృష్ణమూర్తి కి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గృహ సారథులు కన్వీనర్లు పాల్గొన్నారు.

## ఓట్ల దొంగలున్నారు జాగ్రత్త



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఆంధ్రప్రదేశ్లో ఓట్ల దొంగలున్నారని ప్రతి ఓటరు తమ ఓటును కాపాడుకోవాలని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ప్రధాన కార్యదర్శి పూర్వ రాష్ట్ర ఎన్నికల అధికారి డా. నిమ్మగడ్డ రమేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ నెల 2వ తేదీ గుంటూరు లోని పెన్షనర్ల అసోసియేషన్ హాల్లో ఓటు వేద్దాం ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేద్దాం అనే అంశంపై జరిగిన కళాజాత కార్యక్రమానికి సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు. డా. నిమ్మగడ్డ రమేష్ కుమార్ ప్రసంగిస్తూ ఎన్నికల కోడ్ రాకముందే రాజకీయ పార్టీల నేతలు ఓటర్లకు చీరలు, కుక్కర్లు, డబ్బులు పంచుతూ ఉంటే ఎన్నికల కమిషన్ పేక్షక పాత్ర పోషిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం కేంద్ర ఎన్నికల కమిషన్ కి నివేదికలు కూడా పంపడం లేదని అన్నారు. తిరుపతి లోక్ సభ ఉప ఎన్నికల్లో ఫోటోలు మార్ఫింగ్ చేసి 35 వేల దొంగోట్లను వినియోగించారని ఈ పరిస్థితి భారతదేశంలో ఏనాడు జరగలేదని అన్నారు. రాష్ట్ర సి ఈ ఓ దీర్ఘ నిద్ర నుండి లేచి పనిచేయాలని అన్నారు. కొందరు పోలీస్ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని వివరించారు. ప్రజల్లో నిశ్శబ్ద విప్లవం రావాలని రాష్ట్ర అభివృద్ధిని, సుపరిపాలనకు, ఉపాధి కల్పనకు తోడ్పడే నేతలను ఎన్నుకోవాలని కోరారు. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లం రెడ్డీ లక్షణా రెడ్డి ప్రసంగిస్తూ భారతదేశంలో కల్లా అత్యంత ఎన్నికల వ్యయం ఆంధ్రప్రదేశ్లో జరగబోతుందని ప్రజాస్వామ్యం ధన స్వామ్యంగా మారుతుందని అన్నారు. అధికార యంత్రాంగం, అధికార పార్టీ కను సన్నల్లో అక్రమాలకు పాల్పడుతోందని పేర్కొన్నారు. రంగం ప్రజా సాంస్కృతి వేదిక ఆర్. రాజేష్ నేతృత్వంలో కళాకారుల బృందం ఆట పాట మాటలతో ఓటర్లను చైతన్యం గావించే కార్యక్రమాలు నిర్వహించారు. సబికులను ఆలోచింపజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్, పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డి. వెంకటేశ్వర్లు , ప్రైవేటు విద్యాసంస్థల నేత మేకల రవీంద్రబాబు, ప్రోగ్రెసివ్ ఫోరం అధ్యక్షులు పి.మల్లికార్జునరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ఉమ్మడి అభ్యర్తి విజయానికి కృషి చేయాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జనసేన నాయకులు పారిశ్రామిక వేత్త విక్కుర్తి శ్రీనివాసును అవనిగడ్డ, చల్లపల్లి మండలాలకు చెందిన పలువురు మర్యాదపూర్వకంగా శ్రీనివాస్ నివాసంలో కలిసి మద్దతు తెలిపారు. శనివారం విక్కుర్తి శ్రీనివాస్‌ను వీరమహిళలు, జనసైనికులు మర్యాదపూర్వకంగా కలువగా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని విక్కుర్తి సూచించారు. పలు విషయాలను శ్రీనివాస్ దృష్టికి వీరమహిళలు, జనసైనికులు తీసుకురాగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

# బీసీ కుల సంఘాల ఆత్మీయ సమావేశం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** విజయవాడలో ఏర్పాటు చేసిన బీసీ సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో నూతనంగా ఎన్నుకోబడిన మైలవరం నియోజకవర్గం సమన్వయకర్త సర్నాల తిరుపతిరావు రావు పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ పేదవాడికి అయిన నాకు ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేసి అవ కాశం కల్పించిన జగన్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అలాగే బీసీలకు

## నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ సర్నాల తిరుపతిరావు

రాజ్యాధికారం కల్పించలానీ అంబేద్కర్ ఆశయ సాధనకై జగనన్న చూపించే చొరవ ఈ దేశంలో ఇప్పుడున్న రాజకీయాలకు భిన్నంగా బీసీలు ఎదుగుదల కోరుకునే నాయకుడు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమే! మైలవరం నియోజకవర్గంలో పోటీ చేస్తున్న నన్ను గెలిపించి, మన బీసీ లందరూ కలిసి మన బీసీల సత్తా ఏమిటో పెత్తందారులకు చూపించాల్సిందిగా కోరుతున్నాను ఇది ఒక పేద బీసీకి పెత్తందారులకు మధ్య పోటీగా నేను మీకు చెప్పదలుచుకున్నాను నాకు ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న అనంతరం బీసీ అన్నదమ్ములందరూ నన్ను ఎంతగానో ఆదరించి అభిమానించి ప్రత్యక్షంగా పరోక్షంగా నాకు అభినందనలు తెలిపి హర్షం వ్యక్తపరిచారు నేను మీలో ఒకడిని...మీ నుంచి వచ్చిన వాడిని మీతోనే ఉండేవాడిని... నన్ను పార్టీలకు అతీతంగా ఒక సామాన్య బీసీని నన్ను ఆదరిస్తారని ఆదరించి అఖండ విజయం చేకూరుస్తారని నేను నమ్ముతున్నాను భవిష్యత్తులో బీసీల అభ్యున్నతికి నా వంతు పోరాటం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేసుకుంటున్నానుజై బీసీ జై జై బీసీ జై భీమ్ఈ కార్యక్రమంకు ఆహ్వానించి ఆదరిస్తున్న ప్రతి ఒక్క బీసీ సోదరుడికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను..

## ఘనంగా జరిగిన పోలుకొండ సీఎస్ఐ చర్చ్ 9వ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కొడాలి నాని



**నందివాద, మేజర్ న్యూస్:** నందివాద మండలం పోలుకొండ గ్రామంలోని సి.ఎస్.ఐ చర్చ్ 9వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొడాలి నాని సీఎస్ఐ పాస్టర్లు, క్రైస్తవ విశ్వాసులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మానవాళి హితం కోరుతూ నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనల్లో ఎమ్మెల్యే నాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ చర్చ్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని, దేవుడికి, మనకు మధ్య వారదులుగా ఉన్న తుమ్మలపల్లి డీనరీ చైర్మన్ రెవ. బొల్లవరపు వరప్రసాద్ బంటుమిల్లి డీనరీ చైర్మన్ రెవ.మద్దా జాషువా,సంఘ కాపరి రెవ.మద్ద ఎలీషా,రెవ.తునూరి విద్యాసాగర్, రెవ.తిమోతి లతో కలిసి ప్రార్ధనలో పాల్గొనడం సంతోషకరమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రజలందరు నిండు నూరేళ్లు, తమ కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించేలా లోక రక్షకుడైన ప్రభువు అనుగ్రహం పొందాలని ఎమ్మెల్యే నాని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ఐ సంఘ పెద్దలు వల్లే లోకేశరావు, మానేపల్లి నాగేశ్వరావు,తోమ తోటి చిట్టి,పిట్టా ప్రసన్నకుమార్,చుండూరు ప్రకాష్ రావు ఎమ్మెల్యే కొడాలి నానికు గౌరవ సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల ఆదాం,వైసీపీ నాయకులు పాలేటి చంటి,తోట నాగరాజు,కందుల నాగరాజు, పలువురు దైవసేవకులు,పెద్ద సంఖ్యలో క్రైస్తవ మత విశ్వాసులు,స్వాములు, మాతలు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** పట్టుదలతో చదివి ఉన్నత స్థాయి కి విద్యార్థులు ఎదగాలి జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. మచిలీపట్నం రూరల్ కానూరు జడ్పీ హైస్కూల్ లో 10వ తరగతి విద్యార్థుల ఫారెవెల్, జ్ఞానసరస్వతి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ ఏదైనా సాధించాలని పట్టుదల, కృషి తో చదివిన విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుతారన్నారు. ఈ వయసులోనే ఒక లక్ష్యం పెట్టుకుని చదువుకొని ఇంజనీర్లు, డాక్టర్లు, లాయర్లు, కలెక్టర్లు అవ్వాలనే సంకల్పం తో చదవాలన్నారు. ఈ సంవత్సరం కానూరు హై స్కూల్ నుండి 100% పాస్ పెర్సెంటేజ్ ఉండాలని ఆంకక్షించారు. పిల్లల చదువులకు ఎటువంటి సహాయం కావాలన్నా చేయటానికి ఎప్పుడు ముందుంటన్నన్నారు. సత్యసాయి ట్రస్ట్ వారు సమాకూర్చిన ఎగ్జామ్స్ పాడ్స్ని పిల్లలకు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



## నిండైన జీవితానికి రెండే చుక్కలు

**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలవద్ద చిన్నారులకు పోలియో చుక్కలు వేయించండి అని జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు అన్నారు. ప్రతి ఒక్కరూ 1. సంవత్సరం నుండి 5.సం. చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. పోలియో ఒక రకమైన వైరస్ వల్ల వస్తుందని ముఖ్యంగా అశుభ్రమైన ఆహారం తినడంవల్ల ఈ వ్యాధి క్రిములు కడుపులో ప్రవేశించి వ్యాధిని కలిగిస్తాయని అందువల్ల చిన్నారుల పట్ల ప్రత్యేకశ్రద్ధ వహించాలని అన్నారు. ఈ వ్యాధి మామూలుగా ఒకటి, రెండేళ్ళ పిల్లలకు ఎక్కువగా వస్తుందని వ్యాధి నిర్మూలనకు చిన్నారులు అంగవైకల్యం బారిన పడకుండా తల్లిదండ్రులు బాధ్యతగా తమ చిన్నారులకు 1.నుండి 5.సం. లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఇది బిడ్డ అంగవైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక మార్గమని గడ్డం రాజు తెలిపారు.

## బ్యూరో అఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఆధ్వర్యంలో శిక్షణ




**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** బ్యూరో అఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వారి ఆధ్వర్యములో కృష్ణా జిల్లా లోని అందరూ సర్పంచ్ లకు పంచాయతీ కార్యదర్శులకు 4 రోజులు పాటు (ఫిబ్రవరి 27 నుండి మార్చ్ 02 వరకు ) శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తము 763 మంది శిక్షణ పొందారు. గ్రామ స్థాయిలో ప్రజలందరికి స్టాండర్డ్స్ పై అవగాహన కల్పించుట ముఖ్య ఉద్దేశ్యం. ఇంకా గ్రామ పంచాయతీలలో కొనుగోలు చేసే ఎలక్ట్రిక్ సామానులు, రోడ్లు వేయుటకు ఉపయోగించే సిమెంట్ ఐఎస్ఐ మార్క్ కలిగి ఉన్నాయా లేదా అని పరిశీలించుకోవచ్చు ఇంకా కిచెన్ లో ఉపయోగించే గ్యాస్ సిలిండర్, ప్రెషర్ కుక్కర్, ప్యాకేజెడ్ డ్రింకింగ్ వాటర్, బంగారం మొదలైనవి నాణ్యత ప్రమాణాలను కలిగి ఉన్నాయా లేదా అని పరిశీలించి మోసాన్ని అరికట్టవచ్చు, ప్రమాదాలను నివారించవచ్చు మొదలైన విషయాల పై సర్పంచ్ లకు, కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో జాయింట్ డైరెక్టర్ కన్స్యూమర్ అఫైర్స్ గవర్నమెంట్ అఫ్ ఇండియా సాయి కుమార్, రిసోర్స్ పర్సన్, జడ్పి సీఈఓ జ్యోతిబసు, డిస్ట్రిక్ పంచాయితీ అధికారి నాగేశ్వరనాయక్ పాల్గొన్నారు.



## మత్స్యకారులకు మా ప్రభుత్వం అండగా ఉంటుంది

**జగ్గయ్యపేట, మార్చి 2, మేజర్ న్యూస్:** వేదాద్రి గ్రామంలో మత్యకారులకు సొసైటీ పత్రాలను, గుర్తింపు కార్డులను రాష్ట్ర ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను గుర్తింపు కార్డులు అందజేసారు. ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి మత్స్యకారుల సంక్షేమం కోసం ఎన్నో చర్యలు తీసుకున్నారని, మత్స్యకారులకు మా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,వేదాద్రి మత్యకారుల సొసైటీ ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని సొసైటీ ఏర్పాటు చేయడం వల్ల మత్యకారుల కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అ వుతాయని వేదాద్రి గ్రామంలోని మత్యకారులు చిరకాల వాంఛ నేటితో నెర వేరిందని ఉదయభాను అన్నారు. గ్రామానికి చెందిన శిలం నాగరాజు వైసీపీ పార్టీలో చేరారు. ఉదయభాను పార్టీ కండవ కప్పి పార్టీలోకి సాదరంగా ఆ హ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యా వికాస్లో ఎకో క్లబ్ ఏర్పాటు



**గుడివాడ, మేజర్ న్యూస్:** పట్టణంలోని బైపాస్ రోడ్డులోని విద్యా వికాస్ పాటశాలను నేషనల్ గ్రీన్ కార్ప్ డైరెక్టర్ స్రవంతి శనివారం పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులు నిర్వహిస్తున్న ఎన్విరాన్ మెంట్ ఎడ్యుకేషన్ ప్రోగ్రా మ్ని పరిశీలించారు. పాఠశాలలో పచ్చని చెట్లను చూసి హర్షం వ్యక్తం చేశారు. వాతావరణం సమతుల్యతకు చెట్లపెంపకం ఆవస్యమన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ అన్నపూర్ణ, పాఠశాల డైరెక్టర్లు సుబ్బారావు, సాంబశివరావు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాపు కార్పొరేషన్ డైరెక్టర్గా బొమ్మిశెట్టి భాస్కరరావు



**నందిగామ, మార్చి 2, మేజర్ న్యూస్:** మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బొమ్మి శెట్టి భాస్కరరావు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా నియామకం అవ్వ డంతో నందిగామ పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ని, శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ని శనివారం వీరులపాడు మండల నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారుఈ సందర్భంగా బొమ్మిశెట్టి భాస్కరరావు మాట్లాడుతూ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా తనకు అవకాశం కల్పించి తన నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీలకు రుణపడి ఉంటానని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో కాపుల సంక్షేమానికి, అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బొమ్మిశెట్టి భాస్కరరావు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా, నేడు వారి సతీమణి నరసింహారావు పాలెం గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారని.. అదేవిధంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కూడా క్రియాశీలకంగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేశారని.. వివిధ హోదాలలో ప్రజలకు ఎన్నో సేవలు అందించారని.. నేడు ఆయన రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులయ్యారని.వారు మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన అభినందించి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## బచ్చుల అర్జునుడుకి ఘన నివాళి



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** మాజీ శాసన మండలి సభ్యులు, టీడీపీ క్రమశిక్షణ సంఘం సభ్యులు బచ్చుల అర్జునుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించిన మాజీ మంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకల నారాయణరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, గొర్రెపాటి గోపీచంద్, నగర అధ్యక్షులు ఇలియాస్, వెంకన్న, అర్జునుడి కుమారుడు బచ్చుల బోస్, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాలంటీర్ పోస్టులను భర్తీ చేస్తూ అపోయింట్మెంట్ ఆర్డర్స్ ఇచ్చిన నగర మేయర్



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** మచిలీపట్నం నగర పాలక సంస్థలో వివిధ డివిజన్లలో ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్టులను భర్తీ చేస్తూ అపోయింట్మెంట్ ఆర్డర్స్ ఇచ్చిన నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ. మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్ల నుండి ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్టులకు సంబంధించి సుమారు 10 మందికి నగర పాలక సంస్థలో అపోయింట్మెంట్ ఆర్డర్స్ అందచేసిన నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ శీలం భారతి. ఈ కార్యక్రమంలో 9వ డివిజన్ కార్పొరేటర్ రాసంశెట్టి వాణి శ్రీ, కో ఆప్షన్ సభ్యులు బేతపూడి రవి, 22వ డివిజన్ కార్పొరేటర్ యకసిరి వెంకటేశ్వరరావు, 38వ డివిజన్ ఇంచార్జ్ గుప్తా, మాజీ కౌన్సిలర్ దనికొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## అత్యవసర సేవల విభాగంలో 31 శాఖలను చేర్చినట్లు ఉత్తర్వులు జారీ



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** సాధారణ ఎన్నికలు 2024 సందర్భంగా జిల్లాలో అత్యవసర సేవలు అందించే శాఖలను ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 60, క్లాజ్(సి) అనుసరించి, అత్యవసర సేవల విభాగంలో 31 శాఖలను చేర్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఉత్తర్వులు జారీ చేశారు.

**అత్యవసర సేవల విభాగంలో పేర్కొన్న శాఖలు**

1) మెట్రో, 2) రైల్వే ట్రాన్స్పోర్ట్ (ప్యాసింజర్ అండ్ ఫ్రైట్ సర్వీసెస్) సర్వీసెస్ 3) పోలింగ్ కవరేజ్ నిమిత్తం ఎన్నికల సంఘం జారీ చేసిన అధీకృత లేఖలు పొందిన మీడియా ప్రతినిధులు, 4) విద్యుత్ శాఖ 5) బిఎస్ఎన్ఎల్ 6) తపాలా శాఖ, 7) దూరదర్శన్ 8)ఆల్ ఇండియా రేడియో 9) రాష్ట్ర మిల్క్ యూనియన్ అండ్ పాల సహకార సంఘాలు 10) వైద్య ఆరోగ్యశాఖ 11) ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 12) ఏవియేషన్ 13) రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) 14)అగ్నిమాపక సేవలు 15) ట్రాఫిక్ పోలీస్ 16)అంబులెన్స్ సర్వీసెస్ 17)షిప్పింగ్ 18)ఫైర్ ఫోర్స్ 19)జైల్ 20)ఎక్సైజ్ 21) వాటర్ అథారిటీ 22)ట్రెజరీ సర్వీసెస్ 23)అటవీ శాఖ 24) సమాచార పౌర సంబంధాల శాఖ 25) పోలీస్ శాఖ 26)సివిల్ డిఫెన్స్ మరియు హోంగార్డ్స్ 27) ఆహార, పౌరసరఫరాలు వినియోగదారుల వ్యవహారాలు 28)పవర్ 29) ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా 30)ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో 31)పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్. వీరందరికీ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించబడిందని తెలిపారు. బ్యాలెట్ ద్వారా వినియోగించుకునేందుకు అవకాశం కల్పించబడిందని కలెక్టర్ తెలిపారు.

## కోనేరు సెంటర్లో పేదలకు అన్నదానం



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** మచిలీపట్నం నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ పేర్ని కృష్ణ మూర్తి(కిట్టు) పుట్టినరోజు సందర్భంగా స్థానిక కోనేరు సెంటర్లో పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ శీలం భారతి, కార్పొరేటర్లు,ఇంచార్జ్ లు, వైస్సార్సీపీ కార్యకర్తలు, పార్టీ నాయకులు, పేర్ని కిట్టు అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా చిట్టిబాబు జన్మదిన వేడుకలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** యాసం చిట్టిబాబు జన్మదిన వేడుకలను అవనిగడ్డలో పలు చోట్ల పెద్ద ఎత్తున నిర్వహించారు. స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు పెద్ద ఎత్తున సుభాకాంక్షలు తెలిపారు. శనివారం చిట్టిబాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గాంధీక్షేత్రంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, చిట్టిబాబు అభిమానుల సమక్షంలో భారీ కేక్ను కట్ చేసి మితాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ రక్తదానం, సామాజిక సేవలతో దివిసీమకే వన్నెతెచ్చిన యాసం గవర్నర్ అవార్డు గ్రహీత పొందిన వ్యక్తి అని అన్నారు. అన్నీ వర్గాల్లో మంచి ఆత్మీయ మిత్రుడిగా యాసం చిట్టిబాబు పెరొందారని, ఎవరికి సమస్య ఉన్నా తన సమస్యగా భావించి ముందుండే వ్యక్తి యాసం చిట్టిబాబు అన్నారు. మండల బుద్ధప్రసాద్ చిట్టిబాబుకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలుపగా మండలి వెంకట్రామ్, కొల్లూరి వెంకటేశ్వరరావులు దుసాలువాతో ఘనంగా సత్కరించారు. జనసేన పార్టీ నాయకులు ప్రముఖ పారిశ్రామిక వేత్త విక్కుర్తి శ్రీనివాసరావు వేకువ జామునే చిట్టిబాబును ఇంటి వద్ద కలిసి పూల బొకె అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డిఎస్పి కార్యాలయం సమీపంలోని రవి మోటర్ మోకానిక్ షెడ్డు వద్ద రవి ఆద్వర్యంలో పెద్ద గజమాలతో చిట్టిబాబును సత్కరించారు. చిట్టిబాబు అభిమానులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి మితాయిలు పంచి పెట్టారు. 3వ వార్డులోని గుర్రపు చెరువు వద్ద పంచాయితీ వార్డు సభ్యులు అడపా వెంకటేశ్వరరావు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యాసం చిట్టిబాబు కేక్ కట్ చేసి మితాయిలు పంచి పెట్టారు. 7 వ వార్డులోని క్లబ్ వద్ద చిట్టిబాబు అభిమానులు, బంధుమిత్రులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి మితాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా జనసేన, తెలుగుదేశం పార్టీ, వైసిపి, కాంగ్రెస్, బిజెపి పార్టీ అభిమానులు, బంధుమిత్రులు,స్నేహితులు పెద్ద ఎత్తున పాల్గోని శుభాకాంక్షలు తెలిపారు.





## నేడు పోలియో ఆదివారం

**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** జరగబోయే జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి, దీని పట్ల అవగాహన కల్పించడానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ జి. గీతాబాయి అధ్యక్షతన డిఎంహెచ్ఓ కార్యాలయం నుండి ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు. జిల్లాలో ఇప్పటివరకు పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరముల లోపు వయసు గల 139180 మంది పిల్లల అందరకు నూరు శాతం పోలియో చుక్కలు వేయటానికి కావలసిన 185240 డోసులను సిద్ధం చేసుకుని గ్రామీణ ప్రాంతాలలో గల 956, పట్టణ ప్రాంతాల్లో గల 127 పోలియో బూతులు, 62 మొబైల్ బూతులు, 23 ట్రాన్సిట్ బూతులను ఏర్పాటు చేసి 4898 మంది సిబ్బందిని నియమించుట జరిగిందన్నారు. మార్చి 3 తేదీ బూతు స్థాయిలో పోలియో చుక్కల నిర్వహించుట జరుగుతుందన్నారు. 4,5 తేదీలలో మిగిలి పోయిన పిల్లలకు ఇంటింటి సర్వే ద్వారా గుర్తించి నూరు శాతం పూర్తి చేయుటకు తగిన ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ వారి తో పాటు జిల్లాలోని ఇతర అనుబంధ శాఖల సహకారాన్ని తీసుకొని నిర్వహించటం జరుగుతుంది. జిల్లాలో గల 158 ఐ రిస్క్ ప్రాంతాలైన ఇసుక పట్టీలు, క్రషర్స్, సంచార జాతులు వంటి వారిని సైతం సర్వే చేసి గుర్తించి పోలియో చుక్కలు వేయటానికి ఆయా ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేటాయించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ సీతాకుమారి, డాక్టర్ నాగ భవాని, పిపి యూనిట్ వైద్యాధికారి డాక్టర్ పి.సుష్మ, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, సిబ్బంది, ఆశాలు, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల బోధన సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు, అంగన్వాడీ కార్యకర్తలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరవ కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ వారి ఆదేశానుసారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి సర్వం సిద్ధంగా ఉన్నదని డాక్టర్ జి.గీతాబాయి తెలియజేశారు.

## ఎంపీ కేశినేనిని కలిసిన వైసీపీ నేతలు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్సిపి నాయకులు, ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) ని మర్యాదపూర్వకంగా కలిసిన మైలవరం నియోజకవర్గ వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు జి.కొండూరు మండల జడ్పిటిసి మందా జక్రి వీరితోపాటు వైఎస్ఆర్సిపి మైలవరం నియోజకవర్గ సమన్వయకర్త సర్నాల తిరుపతి రావు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ సీనియర్ నాయకులు కలిసి నియోజకవర్గంలోని జరుగుతున్న పరిణామాల గురించి ఎంపీ కేసినేని నాని కి వివరించారు.

## 8వ తేది శుక్రవారం మహా శివరాత్రి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఈ నెల 8 వ తేది శుక్రవారం మహా శివరాత్రి మహోత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లకు ఆలయ కమిటీ ఆద్వర్యంలో సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని పాత ఎడ్లంక గ్రామంలో కొలువై ఉన్న శ్రీ బాల కోటేశ్వర స్వామి వారి వార్షిక మహా శివరాత్రి శోభాకృత నామ సంవత్సరం మాఘ బహుళ త్రయోదశి శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు శనివారం మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సునీల్ సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎం.పి.డి.ఓ ఎం మరియాదేవి, ఎస్.ఐ రమేష్, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ సైకం లక్ష్మణరావు, ఆలయ కార్యనిర్వాహణాధికారి వై శ్రీనివాసరావులతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా తపస్సు కాల ఆత్మీయ కూడికలు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం సహాయం మత విచారణ గురువు అనిల్ ఎం ఎస్ ఎఫ్ చే మూడు రోజుల పాటు ఆధ్యాత్మిక స్వస్థత, తపస్సు కాల ఆరాధన కూడికలు ప్రారంభించారు. స్థానిక ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఉన్న దేవాలయంలో ఈ ఆధ్యాత్మిక కూడికలు మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఫాదర్ అనిల్ తెలిపారు. ఈ మూడు రోజులపాటు 6 గంటలకు పరిశుద్ధ జపమాల, పరిశుద్ధ సిలువ మార్గం, దివ్య సప్రసాద ఆశీర్వాదం, దివ్యబలి పూజ పూజ అనంతరం భక్తులకు ప్రేమ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నేడు మొదటి రోజు అత్యంత వైభవంగా ఘనంగా దివ్యసప్రసాద ఆశీర్వాదం, దివ్యబలి పూజను వివిధ గురువులచే నిర్వహించారు.

# లాటరీ వ్యాపారాన్ని అడ్డుకునే వారే లేరా?

**నూతన ఏసీపీ డా.రవి కిరణ్ ఉక్కుపాదం మోపుతారని ప్రజలు చర్చ**

**నందిగామ పట్టణంలో పాత బస్టాండ్ కేంద్రంగా జిల్లాను శాసిస్తున్న కంచికచర్ల వ్యాపారులు**

**మేము ఎవరిని లెక్క చేయమంటున్న లాటరీ రాయుళ్లు**

**నందిగామ, మార్చి 2, మేజర్ న్యూస్ :** జీవితంలో పైకి రావాలంటే గొడ్డులా కష్టపడితే సరిపోదు. దానికి లక్ కూడా తోడుండాలి" అని మన పెద్దలు అంటారు. అందుకే, కొంతమంది తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడం కోసం లాటరీ టికెట్లు కొనుగోలు చేస్తుంటారు. అయితే, ఇది సరదాగా మొదలై వ్యసనంగా మారే ప్రమాదం ఉంది. మద్యానికి బానిసైనట్లే లాటరీ టికెట్లకు కూడా అలవాటు పడి కష్టార్జితమంతా ఇందులోనే పెడుతుంటారు. అందుకే, కొన్ని రాష్ట్రాల్లో లాటరీ టికెట్లను నిషేదించారు. అలాగని ఇండియాలో లాటరీ టికెట్ల అమ్మకం, కొనుగోలు నేరం కాదు. ఇండియాలో ఇందుకు ప్రత్యేక చట్టం ఉంది. లాటరీలకు చట్టబద్ధత కల్పించే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకే వదిలేసింది. 1998 లాటరీ నియంత్రణ చట్టం ప్రకారం.. కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు వారి స్వంత చట్టాన్ని రూపొందించుకోవడానికి అధికారం ఇచ్చింది. దీని ప్రకారం కొన్ని రాష్ట్రాల్లో లాటరీ చట్టబద్ధమైనది. మిగతా రాష్ట్రాల్లో మాత్రం దీనిపై నిషేదం విధించాయి. కనీసం ప్రైవేట్ సంస్థలు కూడా లాటరీని నిర్వహించకూడదు. అయితే, ఏ రాష్ట్రంలో లాటరీ ఆ రాష్ట్రానికే వర్తిస్తుంది. లాటరీకి చట్టబద్ధత లేని రాష్ట్రాల ప్రజలు పక్క రాష్ట్రం నుంచి లాటరీ టికెట్లను కొనుగోలు చేయడానికి వీల్లేదు. కానీ, ఇప్పుడంతా ఆన్‌లైన్ అయిపోయింది. కేరళా లాటరీ టికెట్లు ఇప్పుడు ఆన్‌లైన్‌లో కూడా అందుబాటులో ఉన్నాయి. నందిగామ లో విచ్చలవిడిగా లాటరి విక్రయాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడం, ముఖ్యంగా కంచికచర్లకు చెందిన లాటరీ వ్యాపారులు పాత బస్టాండ్ వినాయకుని గుడి వెనుకాల లాటరీ మాఫియా స్థానాన్ని ఏర్పాటు చేసుకొని పశ్చిమ ఎన్టీఆర్ జిల్లాను శాసిస్తున్నారు. నూతనంగా నందిగామ డివిజన్ ఏసిపి గా విధులు నిర్వహిస్తున్న రవికిరణ్ ఈ లాటరీ టికెట్లపై ఉక్కు పాదం మోపుతారని ప్రజల ఆశిస్తున్నారు. అదృష్టాన్ని పరీక్షించుకోవడం కోసం కొంతమంది రోజువారీ కూలీ పని చేసే కుటుంబాలు మధ్యతరగతి కుటుంబాలు లాటరీ అనే ముసుగులో 100 రూ,ల నుండి 800 రూ ల విలువ గల టికెట్లను వేలల్లో రోజు కొనుగోలు చేసి లాటరీలు తగలక రేపు లేదా ఎల్లుండి ఏదో ఓ రోజు లాటరీ పడకపోదా అనే ఆశతో లాటరీ లను కొనుగోలు చేస్తూ, లాటరీ పడకపోయేసరికి నిరుత్సాహానికి గురై లాటరీల పేరుతో మోసపోయామని తెలుసుకొని కుటుంబాలను వీధిపాలు చేసి అప్పుల ఊబిలో కొరకు పోయి అనేక కష్టాలు పడుతూ జీవితాన్ని అర్ధాంతరంగా ముగిస్తున్న ఆభాగ్యులు ఎంత మందోఉన్నారు.. నందిగామ ప్రాంతంలో లక్ష్మీ ప్రసన్న థియేటర్ వద్ద ఆర్టీసీ బస్టాండ్ వద్ద పాత బస్టాండ్ వద్ద గాంధీ సెంటర్లో చిన్న చిన్న బడ్డీ కోట్ల వద్ద టీ స్టాల్ వద్ద లాటరీ వ్యాపారస్తులు అక్రమంగా విక్రయిస్తూ కుటుంబాలు చిన్నాభిన్నం చేస్తున్నటువంటి సందర్భాలు ఎన్నో ఎన్నో ఎన్నెన్నో ఉన్నాయి.. అయినా అధికారగణం వాళ్ళ ఆగడాలని అడ్డుకట్ట వెయ్యలేకపోగా అనేక ప్రాంతాలలో వాళ్ల వ్యాపారం రోజురోజుకీ అక్రమంగా సాగుతా పోతుంది. గత నెలలో సిటీ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరుగుతున్న స్పందన




కార్యక్రమంలో ఫిర్యాదు చేసినప్పటికిని స్థానిక అధికారులు చర్యలు ఎలాంటి తీసుకొకపోవడంతో ప్రజలలో పలు అనుమానాలకు దారి తీస్తున్నాయి.అక్రమ లాటరీ వ్యాపారస్తులను ఏ వ్యవస్థ అడ్డుకట్ట వెయ్యదా..? వెయ్యలేదా...? అని ప్రజలు ఆయా ప్రాంతాలలో చర్చించుకుంటున్నారు. లాటరీల ముసుగు నుండి నందిగామ ప్రాంతాన్నికాపాడేవారే లేరా అని ప్రజలు తీవ్రంగా చర్చించుకుంటున్నారు.

# శ్రీ గౌరీశంకర స్వామి వారి ధర్మకర్తల కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం







**నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కొడాలి నాని**

**రాష్ట్రంలో దేవాలయాల అభ్యున్నతికి సీఎం జగన్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని కితాబు**

**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ పట్టణం గౌరీ శంకరపురంలో వేంచేసియున్న గౌరీ శంకర స్వామి వారి దేవస్థాన ధర్మకర్తల కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాలు శనివారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే కొడాలి నాని సమక్షంలో నూతన ధర్మకర్తల కమిటీ సభ్యులు దేవాదాయ శాఖ నిబంధనల ప్రకారం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. అధ్యక్షుడు డాక్టర్ బండారు శ్యామ్ కుమార్,ఇతర కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే కొడాలి నాని శుభాకాంక్షలు తెలియచేశారు. తొలుత ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే కొడాలి నానికు దేవస్థాన సాంప్రదాయం ప్రకారం, అధికారులు గౌరవ స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే కొడాలి నానికు,వేద పండితులు వేద ఆశీర్వచనాలు ఇస్తు, స్వామివారి ప్రసాదం అందచేసి దేవస్థాన సంప్రదాయం ప్రకారం సత్కరించారు. ఈ సందర్భంగా దేవస్థాన మండపం వద్ద జరిగిన కమిటీ అభినందన సభలో ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ. గత విడతలో బాధ్యతలు నిర్వహించిన ఇదే కమిటీ, అంకితభావంతో దేవస్థాన అభివృద్ధికి ఆదర్శప్రాయంగా కృషి చేశారని ఎమ్మెల్యే కొడాలి నాని కొనియాడారు. తిరిగి బాధ్యతలు చేపట్టిన గత కమిటీ సభ్యులు మళ్లీ విడతలో ప్రజల్లో భక్తి భావం పెంపొందించేలా, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన పెరిగితే తప్పు చేయాలని భావన ఉండదని ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. అలాగే ధర్మకర్తల కమిటీలు దేవాలయాల వైభవాన్ని పెంపొందించేలా బాధ్యతలు చేపట్టిన కమిటీలు కృషి చేయాలని సూచించారు. ప్రజల్లో ఆధ్యాత్మిక చింతనలు పెంచే కార్యక్రమాలను నిర్వహించేందుకు కమిటీలు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. అనంతరం కమిటీ చైర్మన్ డాక్టర్ శ్యాం కుమార్, ధర్మకర్తల కమిటీ సభ్యులు వి. బాలకృష్ణమూర్తి,యన్. నగేష్, మూడేడ్ల ఉమా, రావుల కొల్లు హైమావతి, కే,వెంకటలక్ష్మి, కె.వి.నారాయణరెడ్డి,లకు ఎమ్మెల్యే కొడాలి నాని వైఎస్ఆర్సిపి నాయకులు, భక్తులు పూలమాలలు, శాలువాలతో అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన ఇఓ నటరాజన్ షణ్ముగం,వైసిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశి భూషణ్,పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, వైసీపీ నాయకులు పాలేటి చంటి, మాదాసు వెంకటలక్ష్మి, నారాయణరెడ్డి, చుండూరి శేఖర్,ఘంటా చంద్రశేఖర్, రావుల కొల్లు సుబ్రహ్మణ్యం, జోగా నాగేశ్వరరావు, అడపా జగదీష్, రమణ కుమార్, జోగా సూర్యప్రకాష్, సురేఖ,హారిక,పలు స్వచ్ఛంద, ధార్మిక సంస్థల సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు, దేవదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి పాత్రపై లోతైన విచారణ జరగాలి

**మాజీ ఎమ్మెల్యే బోండా ఉమా**

**విజయవాడ రూరల్,మేజర్ న్యూస్:** వివేకా హత్య కేసులో జగన్ రెడ్డి పాత్రపై లోతైన విచారణ జరగాలని మాజీ శాసనసభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బోండా ఉమా మహేశ్వరావు డిమాండ్ చేశారు. శనివారం ఆయన నివాసంలో బొండా ఉమా మాట్లాడుతూ వివేకానంద రెడ్డి హత్య కేసులో జగన్ రెడ్డి పాత్రపై సిబిఐ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ధికోసం వైఎస్ వివేకానంద రెడ్డిని జగన్ ముఠానే హతమార్చిందని,గొడ్డలి పోటుతోనే బాబాయి చనిపోయారని జగన్ రెడ్డి అంత కచ్చితంగా ఎలా చెప్పారని, ఆయనకే ఏమి అయినా అతీంద్రీయ శక్తులు ఉన్నాయా? సీబీఐ విచారణ పిటిషన్ వేస్తానని సునీతమ్మ అంటే జగన్ ఎందుకు ఆపారని,దానికి ముందు జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని అన్నారు.మొదట సీబీఐ విచారణ కోరిన జగన్ రెడ్డి తరువాత వద్దు అనడం వెనుక కారణాన్ని, రాష్ట్ర ప్రజలకు చెప్పాలని,సీఎం అయిన తరువాత జగన్ రెడ్డి సీబీఐ విచారణ పిటిషన్ ను ఎందుకు వెనక్కి తీసుకున్నారని ప్రశ్నించారు బాబాయిని చంపిన అబ్బాయిని జగన్ రెడ్డి రక్షించడం వెనుక ఆంతర్యం ఏమిటి,వివేకా ఎలా చనిపోయారో జగన్ కి తెలుసని,మరి దాన్ని ఎందుకు దాచాలనుకుంటున్నారు? అని సందేహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి సీఎం కాగానే కేసు విచారణలో పురోగతి ఎందుకు ఆగిపోయిందని,తన తండ్రికి న్యాయం చేయాలని కూతురు పోరాడుతుంటే, తమ్ముడిని సీబీఐ అరెస్ట్ చేయకుండా జగన్ అడ్డుపడ్డారని.హై ప్రొఫైల్ కేసులో కూడా ఇంత జాప్యానికి జగన్ రెడ్డే కారణం అని సునీతమ్మ చెప్పారని పేర్కొన్నారు.నిజం బయటకు రాకుండా సీఎం జగన్ రెడ్డి ఆపుతున్నారని,కర్నూలులో అవినాష్ ను అరెస్టు చేయడానికి వస్తే,ఉద్రిక్త వాతావరణం సృష్టించింది వైసీపీ నేతలేనని,తన సోదరి వైఎస్ సునీత రెడ్డి అడుగుతున్న ప్రశ్నలకు జగస్ రెడ్డి అండ్ కో సమాధానం చెప్పాల న్నారు.జగన్ రెడ్డి ఇప్పటికైనా ప్యాలెస్ నుంచి బయటకు వచ్చి, వివేకానందరెడ్డిని చంపిన నిజం ఒప్పుకోవాలని,ఇప్పటికైనా వైసీపీ శవ రాజకీయాలు చేయడం మానుకోవాలని హితం పలికారు. ముఖ్యమంత్రిగా కొనసాగేందుకు జగన్ కు కనీస అర్హత కూడా లేదని, ఆడబిడ్డకు న్యాయం చేయలేని సీఎం రాష్ట్రంలో ఉన్న అక్కచెల్లెమ్మలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు.విలువలు, విశ్వసనీయత, మాట తప్పను, మడమ తిప్పను లాంటి సోది డైలాగులు చెప్పడం ఇకనైనా వైసీపీ నాయకులు ఆపాలని, వివేకాను చంపిన వారిని వదిలిపెడితే మంచికి, చెడుకు అర్థం లేకుండా పోతుందని తెలిపారు.పేదలు, పెత్తందార్లకు మధ్య యుద్ధం కాదు, హంతకులకు, రాష్ట్ర ప్రజలకు మధ్య హత్యా రాజకీయాలకు, అభివృద్ధి రాజకీయాలకు మధ్య యుద్ధం అని తెలిపారు.వంచన, మోసం, కుట్రలు, కుతంత్రాలు చేసే పార్టీకి, అభివృద్ధి, సంక్షేమం చేసే పార్టీలకు మధ్య యుద్ధమని, సునీతమ్మ చేస్తున్న న్యాయపోరాటంలో ఆమెకు టీడీపీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.వివేకానంద రెడ్డిని క్రూరంగా గొడ్డలితో నరికి, నరికి చంపిన నరహంతకులకు శిక్ష పడకపోతే,రేపు పౌరుని మాన, ప్రాణాలకు కూడా రక్షణ ఉండదని, కావున సునీతమ్మ న్యాయపోరాటానికి 5 కోట్లమంది పార్టీలకు అతీతంగా,అందరూ మద్దతు




ఇవ్వాలని మన మాన, ధన, ప్రాణాలకు రక్షణ ఉండాలంటే కచ్చితంగా సునీతమ్మ చెప్పినట్లుగా జగన్ రెడ్డిని ఓడించాలని ప్రజలకు తెలియజేశారు.జగన్మోహన్ రెడ్డి వాళ్లకు కుటుంబంలో న్యాయం చేయలేకపోతే, ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, మాజీ ఏఎంసీ డైరెక్టర్ ఘంటా కృష్ణమోహన్ తది రులు పాల్గొన్నారు.

# బచ్చుల అర్జునుడు లేని లోటు తీర్చలేనిది




**గన్నవరం, మార్చి 2, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీకి, కార్యకర్తలకు బచ్చుల అర్జునుడు లేని లోటు తీర్చలేనిదని గన్నవరం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. అర్జునుడు ప్రధమ వర్ధంతి కార్యక్రమాన్ని గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జునుడు చిత్రపటానికి వెంకట్రావ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బి కే ర్ వృద్ధ ఆశ్రమంలో వృద్దులకు, అనాధ పిల్లలకు పళ్ళు అందచేసారు యార్లగడ్డ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కమిట్మెంట్ తో పనిచేసిన నాయకుడు బచ్చుల అని కొనియాడారు. గన్నవరం నియోజకవర్గంలో పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అధినేత ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్చార్జ్ బాధ్యతలు చేపట్టిన ఆయన అరాచక శక్తులకు భయపడక ఎదురొడ్డి నిలిచి పార్టీని నిలబెట్టారని ప్రశంసించారు. అధికారపార్టీ వేదింపులను దాడులను తట్టుకొని నిలబడి కార్యకర్తలకు అండగా ఉన్నారని చెప్పారు. ఆయన లేని లోటు పార్టీ క్యాడర్ కు తీర్చలేనిది అన్నారు. పదవుల కోసం ఆశపడకుండా పార్టీ పటిష్టత కోసం ఒక సైనికుడిలా పని చేశారని గుర్తు చేశారు. అటు పార్టీ నాయకులతోనూ ఇటు కార్యకర్తలతో మమేకమై అందరితో కలుపుగోలుగా ఉంటూ ఆయన పనిచేశారని, ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చిన సంగతి ఈ సందర్భంగా యార్లగడ్డ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గన్నవరం మండల పార్టీ అధ్యక్షుడూ జస్థి వెంకటేశ్వరావు, బీసీ నాయకులు దొంతు చిన్న, మోదుగుముడి సత్యనారాయణ, దయాల రాజేశ్వరావు,గొడ్డళ్ళా చినారావు, గుజ్జర్లపూడి బాబురావు, చిరుమామిళ్ల సూర్యం, కొండేటి వెంకటేశ్వరావు, కొండేటి కొండ, సుహాకర్, సర్నాల బాలాజీ, మేడే పల్లి రమా, మండవ రమ్య, పుట్ట సురేష్,మండవ లక్ష్మి, చిక్కవరపు నాగమణి, కంబంపాటి లక్ష్మి, యనమందల సతీష్, బస్సే సరిత, రాధికా, మల్లేశ్వరి, పరుచూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సరైన పత్రాలు లేకుండా రోడ్డు పైకి వస్తే జరిమానా తప్పదు




### నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

### ట్రాఫిక్ రూల్స్ పాటించండి,రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు కు సహకరించండి

### ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలిఎస్ఐ సుబ్రహ్మణ్యం

**కంచికచర్ల మార్చి 2 మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదాలు నివారణకు రూరల్ సిఐ పి చంద్రశేఖర్ అధ్వర్యంలో ఎస్ఐ సుబ్రహ్మణ్యం సిబ్బందితో కలిసి శనివారం నాడు నెహ్రూ సెంటర్‌లో వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ సుబ్రహ్మణ్య మాట్లాడుతూ ప్రమాదాల నివారణకై ప్రత్యేక దృష్టి సారించామని,రోడ్డు ప్రమాదాల పట్ల వాహన చోదకులకు శనివారం తమ సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు ఈ క్రమంలో ఈ క్రమంలో నెంబరు ప్లేట్లు లేకుండా, లైసెన్సు లేకుండా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా రహదారిపై ప్రయాణం చేస్తున్న వారికి జరిమానాలు విధించారు. రోడ్డు ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలకు బైకు ఇచ్చేటప్పుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, రోడ్డు ప్రమాదాల గురించి పిల్లలకు వివరించాలని 18 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలు నడిపేందుకు సహకరించరాదని తెలియజేశారు వాహనచోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసు వారికి సహకరించాలని తెలిపారు.

# జగనన్న కాలనీల ఇళ్ళ పట్టాల పంపిణీ





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి శనివారం పశ్చిమ నియోజకవర్గం పరిధిలో గల 46వ డివిజన్లో విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 5వ సచివాలయం, కె ఎల్ పార్కులో జగనన్న కాలనీల ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం లో పాల్గొని ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ 323 ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలకు ఇళ్ల స్థలాలను ఇవ్వటమే కాకుండా ఇళ్ళను రిజిస్ట్రేషన్ కూడా చేసిన ఘనత ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిదే అని, ఇటువంటి ముఖ్యమంత్రి మన ఆంధ్రప్రదేశ్ లో ఉంటే



పేదరికం, నిరుద్యోగుల సమస్యలు తగ్గుతాయని మహిళలు ఆర్థికంగా బలపడతారని, స్కూల్ పిల్లలందరూ ఇంగ్లీష్ మీడియం లో చదివి రాష్ట్రంలోనే కాక జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించగలుగుతున్నారని. మిడ్ డే మీల్స్ పథకాలతో విద్యార్థులకు పౌష్టికాహారాన్ని కల్పిస్తూ ఆరోగ్యవంతులగా చేస్తూ ఒక మేనమామల జగనన్న విద్యార్థులను చూసుకుంటున్నారు అన్నారు. మన రాష్ట్రంలో వాలంటీర్, సచివాలయం వ్యవస్థకు నాంది పలికి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ తక్షణం తీరుస్తూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ 1 హెలెన్, సచివాలయం సిబ్బంది, యు సి డి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# 20ఏళ్లు నమ్మి మోసపోయారు



**గుడివాడ, మేజర్ న్యూస్:** కొడాలి నానిని నమ్మి 20యేళ్లు మోసపోయారని, తనకు ఒక్క అవకాశం ఇస్తే గుడివాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని టీడీపీ - జనసేన కూటమి అభ్యర్థి వెనిగండ్ల రాము పేర్కొన్నారు. తెలుగుదేశం - జనసేన కూటమి గతకొన్ని రోజులుగా గుడివాడ నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రచారంలో భాగంగా శనివారం పట్టణంలోని 24వ వార్డులో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి వెనిగండ్ల పర్యటించారు. మహిళలు, యువకులు మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెనిగండ్ల మాట్లాడుతూ నమ్మి అధికారం ఇస్తే కొడాలి నాని గుడివాడను పట్టించుకోలేదన్నారు. 3యేళ్లు మంత్రిగా పనిచేసినప్పటికీ అవినీతి సొమ్మును భారీగా వెనుకేసుకుని నియోజకవర్గ ప్రజలను నట్టేట ముంచాడన్నారు. తనకి ఒక్క అవకాశం ఇస్తే గుడివాడ రూపురేఖలనే సంపూర్ణంగా మార్చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ టీడీపీ - జనసేన ఉమ్మడి సూపర్ సిక్స్ మేనిఫెస్టో లోని అంశాలను వివరిస్తూ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ట్రై సైకిల్ పంపిణీ చేశారు. ఈ పర్యటనలో వెనిగండ్ల రాము వెంట మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, యలవర్తి శ్రీనివాసరావు, బాబ్జీ, డాక్టర్ గోర్జి సత్యన్నారాయణ, టీడీపీ పట్టణ అధ్యక్షులు దింట్యాల, మజ్జి శ్రీనివాసరావు, రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద

### సిఎస్ఐ చర్చ్ 9వ వార్షికోత్సవ వేడుకల్లో రాము



**నందివాడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పోలుకొండ గ్రామంలోని సి.ఎస్.ఐ చర్చ్ 9వ వార్షికోత్సవ వేడుకల్లో శనివారం పాల్గొన్న గుడివాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వెనిగండ్ల రాము సీఎస్ఐ దైవజనులకు, క్రైస్తవ విశ్వాసులకు రాము వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.సిఎస్ఐ చర్చ్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనే అవకాశం కల్పించిన సంఘ పెద్దలకు రాము ధన్యవా దాలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ దేవుడికి, మనకు మధ్య వారదులుగా ఉన్న తుమ్మలపల్లి డీనరీ చైర్మన్ రెవ. బొల్లవరపు వరప్రసాద్ బంటుమిల్లి డీనరీ చైర్మన్ రెవ.మద్దా జాషువా,సంఘ కాపరి రెవ.మద్దా ఎలీషా,రెవ.తునూరి విద్యాసాగర్, రెవ.తిమోతి లతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ప్రజలందరు నిండు నూరేళ్లు, తమ కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించేలా లోక రక్షకుడైన ప్రభువు అనుగ్రహం పొందాలని రాము ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ఐ సంఘ పెద్దలు వల్లే లోకేశరావు, మానేపల్లి నాగేశ్వరావు,తోమ తోటి చిట్టి,పిట్టా ప్రసన్నకుమార్, చుండూరు ప్రకాశరావు రామునీ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గుడివాడ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ అరెకపూడి రామశాస్త్రి, మాజీ ఎంపీటీసీ ఉప్పల వెంకటేశ్వరావు, సర్పంచ్ మానేపల్లి ఝాన్సీ కుమారి, శంకరపాడు సర్పంచ్ కైలా సుబ్బారావు,రామాపురం మాజీ సర్పంచ్ అందుగుల యేసు పాదం, గ్రామ తెలుగుదేశం అధ్యక్షులు కురుమ శ్రీనివాసరావు,లక్ష్మీపురం శ్రీనివాసరావు, గ్రామ ఎస్సీ సెల్ నాయకులు మేడేపల్లి సర్వేశ్వరరావు పలువురు నాయకులు కార్యకర్తలు,పలువురు దైవసేవకులు,పెద్ద సంఖ్యలో క్రైస్తవ మత విశ్వాసులు,స్వాములు, మాతలు, తదితరులు పాల్గొన్నారు.